

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 240 | కర్నూలు | మంగళవారం సెప్టెంబర్ 30 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# విజయవాడ దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు..

విజయవాడ, సెప్టెంబర్ 29(శ్రీచక్ర) : ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనార్థం సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలల్లో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మకి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1,500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని సీఎం నారా చంద్రబాబు నాయుడు వివరించారు.ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలు అందించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోందని.. దీంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని.. రాష్ట్ర సంపద పెరగాలని ఆయన ఆకాంక్షించారు. నవరాత్రుల సందర్భంగా ఇప్పటి వరకూ 8 లక్షల మంది భక్తులు.. దుర్గమ్మ వారిని దర్శించుకున్నారని వివరించారు.ఈ రోజు ఒక్క రోజే 1.20 లక్షల మంది భక్తులు.. దుర్మమ్మను దర్శించుకున్నారని పేర్కొన్నారు. అమ్మ వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. పవిత్రతను కాపాడుతూ.. అధిక మంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రసాదంలో నాణ్యత పెంచామని.. అలాగే వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించామన్నారు. అయితే అమ్మవారి దర్శనాల్లో అధిక సమయం సాధారణ భక్తులకే కేటాయించామని తెలిపారు.దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని చెప్పారు. 2014-19 మధ్య కాలంలోనే దుర్గ గుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేడు మళ్లీ



అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తామన్నారు. రూ. 14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి పనులు చేపట్టామని వీటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు.2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలుండాలని పేర్కొన్నారు. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు.

తిరుమల కొండపై ఉన్నంత స్థలం.. ఇంద్రకీలాద్రిపై లేదన్నారు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాల్సి ఉందని.. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నామని సీఎం వివరించారు. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు అందిస్తుందన్నారు. ప్రముఖ దేవాలయాలకు నగదు కొదవ లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఢిల్లీకి చంద్రబాబు, లోకేశ్.. ప్రధాని మోదీని కలిసి..




అమరావతి, సెప్టెంబర్ 29(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌ల దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. మంగళవారం ఉదయం వీరిద్దరూ న్యూఢిలీ కి బయలుదేరి వెళ్లనున్నారు. సీఐఐ సదస్సు లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ ఆయన భేటీ కానున్నారు. అక్టోబర్ 16వ తేదీన కర్నూలులో జీఎస్టీ 2. 0 కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు అధికారికంగా ఆహ్వానించనున్నారు. మరోవైపు నారా లోకేశ్ సైతం న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో సమావేశమవుతారని తెలుస్తోంది.అక్టోబరు 16వ తేదీన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కర్నూలు నగరంలో ప్రధాని రోడ్‌షో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తోపాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలూ పాల్గొంటారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఇప్పటికే పూర్తి చేసిన పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

# ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం


## ప్రారంభించిన ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,సెప్టెంబర్29(శ్రీచక్ర) : బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానవ ంత్రి నరేంద్ర మోదీ సోమవా రంనాడు ప్రారంబి ంచారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్య క ర్తలు ఈ కార్యక్రమలో పాల్గొ న్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజేపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయ౨నుంది. ఇప్పటి వరకూ అ÷-దదౌకుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఎ÷-లోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

# మహారాష్ట్రలో మత ఘర్షణలు..

## లాఠీచార్జి, 30 మంది అరెస్టు



ముంబై: 'ఐ లవ్ మహమ్మద్' వివాదంపై మహారాష్ట్ర లోని అహిల్యానగర్ లో మత ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. 30 మందిని అరెస్టు చేశారు.అహిల్యానగర్ సిటీలోని మలివాడ ప్రాంతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు 'ఐ లవ్ మహమ్మద్' రంగోలిని ఏర్పాటు చేశారు. దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహిస్తూ ఒక వర్గానికి చెందిన వందలాది మంది సిటీలోని కొత్వాలి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనలకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై వదంతులు నమ్మరాదని ప్రజలను కోరారు.కాగా, రంగోలి వేసిన వ్యక్తులను స్థానిక పోలీసులు గుర్తించారు. ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఒకరు పోలీసు కస్టడీలో ఉన్నారు. రంగోలి వివాదంతో రోడ్లపైకి వచ్చిన పలువురిని అదుపు చేసేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అహిల్యానగర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశామని, ప్రజలు వదంతులు నమ్మరాదని పోలీసులు కోరారు.

# గన్నవరంలో ఉడాన్ యాత్రీ కేఫే

## ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు




విజయవాడ,సెప్టెంబర్29 (శ్రీచక్ర) : గన్నవరం అంతర్జాతీయ విమనాశ్రయంలో ఉడాన్ యాత్రీ కెఫేను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉడాన్ యాత్రీ కెఫేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కెఫేలో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికుల తో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకున్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యాదులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన . ఈ నేపథ్యంలో ఈ యాత్రి కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తదితరులు పాల్గొన్నారు. గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు.

# సౌదీలో పి-4 అవగాహన కార్యక్రమం..

## పాల్గొన్న మంత్రి శ్రీనివాస్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం పి-4పై గల్ఫ్ దేశాలలోని ప్రవాసాంధ్రులలో ఆసక్తి వ్యక్తమవుతుంది. గల్ఫ్‌లోని కీలక దేశమైన సౌదీ అరేబియాలో శుక్రవారం రాత్రి నిర్వహించిన పి-4 అవగాహన కార్యక్రమానికి స్థానిక నివసిస్తున్న ప్రవాసాంధ్రులు.. ప్రత్యేకించి మహిళల నుండి విశేష స్పందన లభించింది.సౌదీలోని ప్రఖ్యాత తెలుగు ప్రవాసీ సంఘమైన సాటా సెంట్రల్ నిర్వహించిన తెలుగు దినోత్సవం కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సౌదీ అరేబియా ప్రతినిధులు పి-4 అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది.300 మందికి పైగా మంది ప్రవాసాంధ్రులు పి-4 పథకంలో మార్గదర్శకులుగా చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లుగా కార్యక్రమ నిర్వహకుల్లో ఒకరయిన తెలుగుదేశం పార్టీ నాయకులు, పల్నాడు జిల్లాకు చెందిన శేఖ్ జానీ బాషా వెల్లడించారు.దేశంలో కేరళతో సహా ఏ రాష్ట్రంలో లేని విధంగా సముగ్ర ప్రవాసీ సంక్షేమ విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేయనున్నట్లుగా ప్రవాసీ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. వీడియో కాల్ ద్వారా సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రవాసీయులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి నుండి కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని నొక్కి చెప్పారు. ప్రవాసీయుల సంక్షేమానికి సంబంధించి కేరళ కంటే మిన్నగా పంజాబ్‌కు దీటుగా ప్రతి జిల్లా కేంద్రంలో రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన ఒక అధికారిక బృందాన్ని నెలకొల్పే దిశగా ప్రభుత్వం యోచిస్తుందని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాలలో పని చేస్తున్న ప్రవాసాంధ్రులు పి-4 పథకంలో భాగస్వామ్యం కావాలని మంత్రి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.



శ్రీచక్ర
మంగళవారం సెప్టెంబర్ 30 2025

# సంపాదకీయం

## తొక్కిసలాటలు ఎందుకు జరుగుతున్నాయి..

తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవీకే అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం.. దేశవ్యా?ప్తంగా సంచలనం సృష్టించింది. ఇదొక్కటే కాదు దేశవ్యాప్తంగా తరచుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో కుంభమేళా మొదలు ఢిల్లీ రైల్వేస్టేషన్, గోవా, ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. సముద్రం ఉప్పొంగలేదు, అగ్ని కీలలు ఎగసి పడలేదు, గాలివాన బీభత్సం సృష్టించలేదు, ఏ వాహనానికి ప్రమాదం జరగనూ లేదు. కానీ ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే 38 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవికే పార్టీ అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట అంతులేని విషాదం మిగిల్చింది. ఈ ఘటనలో మరో 50 మందికి పైగా గాయాలపాలయ్యారు. మృతుల్లో పిల్లలు కూడా ఉండటం గుండెలను పిండేస్తోంది. అయితే ఇది ఎక్కడో ఒక చోట, ఎప్పుడో ఒకసారి జరిగిన ఘటన కాదు. ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటి దాకా.. దేశవ్యాప్తంగా జరిగిన తొక్కిసలాటల్లో అనేక మంది మృత్యువాతపడ్డారు. వేడుకగా నిర్వహించే కార్యక్రమాలే.. మృత్యుకూపాలుగా మారుతుండటంపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2025 జనవరిలో మహాకుంభ మేళాలో తొక్కిసలాట జరిగింది. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరించడానికి భక్తులు వచ్చిన క్రమంలో తొక్కిసలాట జరిగి 30 మంది మృతిచెందారు. 60 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. ఆ తర్వాత ఫిబ్రవరిలో ఢిల్లీలోని రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో మహిళలు, పిల్లలు సహా 18 మంది చనిపోగా మరో 20 మందికిపైగా గాయపడ్డారు. మేలో గోవాలోని శ్రీ లైరై దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు, జూన్‌లో ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలిచిన సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది గాయపడ్డారు. ఇదే నెల.. పూరి రథయాత్రలో ముగ్గురు చనిపోయారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో 8 మంది పిల్లలతో సహా 38 మంది తొక్కిసలాటకు బలయ్యారు. అప్పటివరకు ఆహ్లాదంగా ఉన్న ప్రదేశాలు.. తొక్కిసలాటతో మృత్యుకూపాలుగా మారుతున్నాయి. దీనికి సాధారణంగా.. క్రౌడ్‌లో ఉండే ప్యానిక్ కారణం అని నిపుణులు చెబుతున్నారు. అయితే ఫోరెన్సిక్ సమీక్షలు, పరిశోధనల వివరాల ప్రకారం తొక్కిసలాటలకు ముఖ్య కారణం.. ప్రమాదకర రీతిలో జన సాంద్రత ఉండటమే అని తెలుస్తోంది. ఒక చదరపు మీటర్ ప్రదేశంలో సాధారణంగా 5-7 మంది ఉండాల్సింది.. అంతకంటే ఎక్కువగా కుక్కినట్లుగా ఉండటం, కాలు కదిపే అవకాశం కూడా లేకపోవడం వల్ల.. తో పరిస్థితి దగజారుతోంది. మనం నీళ్లను చిన్నగా తాకితే ఎలా అలలు ఏర్పడతాయో.. మొత్తం ప్యాక్డ్‌గా ఉన్న జనాన్ని ఎవరైనా చిన్నగా తోసినా.. అది పలు రెట్లు పెరిగి కిందపడిపోతారు. అనంతరం ఇతరులు ప్యానిక్ అవుతూ.. అటు ఇటు పరుగెడుతూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో కింద పడిపోయిన వారు.. మిగతా వాళ్ల కాళ్ల కింద చిక్కుకుపోయి, ఊపిరాడక ప్రాణాలు కోల్పోతారు. రాజకీయ పార్టీల సభలు, సినిమా వేడుకలు, రవాణా ప్రాంతాల్లో ఇలాంటి తొక్కిసలాటలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని సందర్భాల్లో పుకార్లు ప్యానిక్‌ను సృష్టిస్తున్నాయి. అది తొక్కిసలాటలకు దారి తీస్తోంది. క్రౌడ్ కంట్రోల్ విషయంలో నిర్వహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరైన ఎంట్రీ, ఎగ్జిట్ ప్లానింగ్.. కార్యక్రమం జరిగే ప్రదేశంలో లైనింగ్స్, బ్యారికేడ్లు లేకపోవడం తొక్కిసలాటలకు దారితీస్తోంది. ఇక జనం ఎక్కువగా వచ్చే ఈవెంట్లలో క్రౌడ్ మేనేజర్లను మోహరించడం లేదు. కొన్ని సందర్భాల్లో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకునేందుకు వారికి ట్రైనింగ్, అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ వలంటీర్లను నియమించినా.. వారికి ప్రమాదకర జనసాంద్రత గురించి అవగాహన లేక క్రౌడ్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నారు. ఫలితంగా తొక్కిసలాటలకు దారితీస్తోంది. వివిధ కార్యక్రమాల్లో లీడర్లు, పూజలు, దర్శనం అంటూ.. జనాలను ఎక్కువ సమయం వెయిట్ చేయిస్తున్నారు. తాజాగా కరూర్‌లో విజయ్ కోసం కూడా అభిమానులు దాదాపు 6 గంటలు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇలా జరిగినప్పుడు ప్రజల్లో అసహనం పెరుగుతుంది. కుంభమేళా లాంటి ప్రదేశాల్లో సీసీటీవీలు, క్రౌడ్‌ను సూచించే సెన్సార్లు ఏర్పాటు చేసినా.. అవి ఇచ్చిన డేటా ఆధారంగా నిర్ణయం తీసుకోవడంలో నిర్వాహకులు విఫలం అయ్యారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే.. అంబులెన్స్‌లు రావడానికి, జనాలు పారిపోవడానికి సరైన మార్గాలు ఉండటం లేదు. ఇంత మంది ప్రాణాలు తీస్తున్న ఇలాంటి తొక్కిసలాటలను సీరియస్‌గా పరిగణించాలి. అవసరమైతే నిర్వాహకులు పటిష్ఠ భద్రత చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలి. ఆర్సీబీ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం క్రౌడ్ కంట్రోల్ బిల్ 2025 తీసుకొచ్చింది. రాజకీయ, సినిమా, మతపరమైన కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు.. నిర్వాహకులకు.. వారు తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి వివరించాలి. అంతర్జాతీయంగా అమలులో ఉన్న భద్రత ప్రమాణాలు పాటించేలా చేయాలి. లేదంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాలి. కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రదేశానికి అనుగుణంగా జన సమూహానికి (అంచనాలు కాదు, శాస్త్రీయంగా లెక్కించాలి) అనుమతించాలి. అలాగే ఇండిపెండెంట్ నిపుణులు ధ్రువీకరించిన క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్లను నిర్వాహకులు అధికారులకు ముందే సమర్పించేలా చర్యలు చేపట్టాలి. ఇలాంటి కార్యక్రమాల్లో మన భద్రత కేవలం నిర్వాహకులపై మాత్రమే లేదు.

## అన్న క్యాంటీన్, పారిశుధ్య నిర్వహణ అంశాల పై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్ లో సానుకూల స్పందన వచ్చే విధంగా కృషి చేయండి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, సెప్టెంబర్ 29 (శ్రీచక్ర) : అన్న క్యాంటీన్, పారిశుధ్య నిర్వహణ అంశాల పై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్ లో సానుకూల స్పందన వచ్చే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్, డిపిఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి పిజిఆర్ఎస్, ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, జీఎస్టీ పన్నుల తగ్గింపుపై విస్తృత అవగాహన కల్పించే అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ కి సంబంధించి కొన్ని అన్న క్యాంటీన్ లలో శానిటేషన్ పనులు సరిగా జరగడం లేదని, భోజనం నాణ్యత సరిగా లేదని, సమయానికి అన్న కాంటీన్లు తెరవడం లేదనే ఫిర్యాదులు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు.. పేదవారికి నాణ్యమైన భోజనం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్ లను ప్రారంభించిందన్నారు... అన్న క్యాంటీన్ లలో శానిటేషన్ పనులు బాగా జరగాలని, భోజనం నాణ్యతగా ఉండాలని, సమయానికి తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. అదే విధంగా శానిటేషన్ కి సంబంధించి కొన్ని ప్రదేశాల్లో ఇంటి ఇంటి చెత్త సేకరణ జరగడం లేదని, డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదనే ఫిర్యాదులు ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు. ఫిర్యాదులు వచ్చిన సంబంధిత సెక్రటేరియట్ సిబ్బందికి నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. ఇటువంటి ఫిర్యాదులు రాకుండా ఇంటి ఇంటి చెత్త సేకరణ జరగాలని, డ్రెయిన్లు శుభ్రం చేయించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి ఎట్ టూ వ్యూ లో ఒక అర్జీ కూడా ఉండకూడదని, వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కేసులు రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని, ఎండార్స్మెంట్ లు నాణ్యతగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీఎస్టీ పన్నుల తగ్గింపుకి సంబంధించిన పోస్టర్ లను మండలాలకు త్వరితగతిన పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు. సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జీఎస్టీ పన్నుల తగ్గింపు గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సచివాలయం సిబ్బంది అందరికీ జీఎస్టీ పన్నుల తగ్గింపు గురించి శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు. దుకాణాల్లో పాత ఎమ్మార్పీ ధరలకే నిత్యావసర వస్తువుల అమ్ముతున్నారనే ప్రతికూల వార్తలు వస్తున్నాయన్నారు. సచివాలయం సిబ్బంది ర్యాండమ్ గా కిరాణా దుకాణాలను సందర్శించి పాత ఎమ్మార్పీ ధరలకే వస్తువులను అమ్ముతున్నారా? లేదా?? అనే విషయాలను వెరిఫై చేయాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.. మరల దుకాణాల్లో పాత ఎమ్మార్పీ ధరలకే నిత్యావసర వస్తువుల అమ్ముతున్నారనే ప్రతికూల వార్తలు వచ్చినట్లయితే సంబంధిత మండల ఎంపిడిఓ బాధ్యత వహిస్తారన్నారు.. సచివాలయం స్థాయిలో డీఆర్డీఏ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ ప్రకారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.. అదే విధంగా కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను,వీడియో లను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## స్త్రీ ఆరోగ్యంతోనే కుటుంబం ఆరోగ్యం.సర్పంచ్ తిరుమల వేణి.





కాజులూరు, సెప్టెంబర్ 29( శ్రీచక్ర)శ్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబ ఆరోగ్యంగా ఉంటుందని ,తద్వారా సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ పేర్కొన్నారు.మెరుగైన సమాజం స్థాపనకు ప్రతీ కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉండాలని ఆమే అన్నారు .ఈమేరకు సోమవారం స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గొల్లపాలెం పిహెచ్ సి పరిదిలో కాజులూరు మండలం బంధనపూడి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ తిరుమల వేణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇలాంటి ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ శిబిరాన్ని సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ . స్థానిక ఎంపిటిసి సభ్యులు సలాది లక్ష్మణరావు ప్రారంబించినారు.చంటి పిల్లలు వైద్య నిపుణులు డాక్టర్ కళ్యాణ్ వైద్య సేవలు అందించారు . ఈ శిభిరంలో 126 మందికి వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మాంగోజీ,భాస్కరమణి ,పోషకాహార శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలొ స్థానిక ఉప సర్పంచ్ నల్లమిల్లి సుభాషిణి బులివెంకటరెడ్డి మోకన వాడపల్లి జక్కన రాజేష్ , సలాది సాయిబాబా , చిర్ర చిన్నారావు పోతురాజు రాంజనబాబు పలివెల రాంబాబు .గొల్ల వేంకటేశ్వరరావు యర్రంశెట్టి నాగబాబు ఎర్రంశెట్టి శంకర్రావు నున్న నారాయణరావు ,సూపెర్వైజరసూర్యారావు కృష్ణ కుమారి,స్వర్ణలత హెల్త్ అసిస్టెంట్ లు నరాల రాజారావు,వెంకటేశ్వర రావు పంచాయతీ కార్యదర్శి శ్రీ చీకట్ల రవికుమార్, పిహెచ్ సి పారామెడికల్ సిబ్బంది 104 సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గున్నారు . ఈ వైద్య శిబిరం లలో ఎన్సీడి స్క్రీనింగ్ కేన్సర్ స్క్రీనింగ్ ఎంసి హెచ్ సేవలు ఇమ్మ్యూనిజషన్అనేమియా స్క్రీనింగ్,పోషణ అవగాహనా కార్యక్రమం జరిగింది.టిబి స్క్రీనింగ్రక్తదానం అవగాహన తదితర కార్యక్రమాలు నిర్వహిచారు.

## సొసైటీ అభివృద్ధికి రైతులంతా సహకరించాలి

**త్వరలో సొసైటీ ద్వారా పురుగు మందులు**
**ఖరీఫ్ సీజన్లో 138 టన్నులు రైతులకు అందించాం**
**సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు**






కాజులూరు, సెప్టెంబర్ 29 (శ్రీచక్ర)త్వరలో తమ సొసైటీ ద్వారా రైతుల సౌలభ్యం కోసం పురుగు మందులు సరఫరా చేయనున్నట్లు పెనుమళ్ళ సొసైటీ చైర్పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారంపెనుమళ్ళ సొసైటీలో మహా జనసభ నిర్వహించారు. సొసైటి అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంఘ సేవలను, సంఘ ప్రగతిని వివరించారు. అలాగే త్వరలో పురుగు మందుల వ్యాపారం కుడా ప్రారంభిసా_మని వెంకటేశ్వరరావు తెలియజేశారు.ఈఖరీఫ్ సీజన్లో 138 టన్నుల ఎరువులు రైతులకు అందిచామని, సంఘంలో 1080 మంది సభ్యులు ఉన్నారని ఆయన తెలిపారు. సొసైటీ అభివృద్ధికి రైతులందరూ సహకరించి, సొసైటీ ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి తద్వారా సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు కోరారు.ఈ సమావేశం లో డైరెక్టర్లు కోన సుబ్రహ్మణ్యం , బొక్కా అప్పన్న , సీఈఓ గొల్లపల్లి శ్రీరాములు , సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శివకుమార్ కు వైసిపి అనుబంధ సంస్థల నూతన అధ్యక్షులు అభినందనలు

తెనాలి, సెప్టెంబర్, 27, : తెనాలిలో వైసిపి అనుబంధం సంస్థల నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు శనివారం మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ను పార్టీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. తమ నియమాగాలకు కృతజ్ఞతగా అభినందనలు తెలిపిన వారిలో వైసిపి పట్టణ విభాగం అధ్యక్షురాలు కొంగర



రాగ మంజరి, వైసీపీ పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా షేక్ పేచ్చింగ్ సుభాని, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడిగా బండ్లమూడి నాగేశ్వరరావు (నాని), తెనాలి గ్రామీణ మైనార్టీ ా తేలప్రోలు సర్పంచ్ షేక్ భాషా, కౌన్సిలర్ యాతాటి అనిల్ కుమార్, మన్నవ ప్రభాకర్, అక్కిదాసు కిరణ్ కుమార్, పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమాలకు తావు లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులు





పెద్దకడబూరు, సెప్టెంబర్ 29, ( శ్రీ చక్ర ) : అక్రమాలకు తావు లేకుండా కూటమి ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందని జాలవాడి, హెచ్.మురవని టిడిపి నాయకులు శీను, దుమ్మల శివన్న లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జాలవాడి హెచ్.మురవని గ్రామాల్లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి రుసుము లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రేషన్ డీలర్లు గాని,సచివాలయ సిబ్బంది గానీ స్మార్ట్ కార్డుల పంపిణీ విషయంలో పశువులకు పాల్పడితే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి కార్యకర్తలు,నాయకులు,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవం లో హక్కుల అవగాహన కల్పిస్తూ, సమస్యలు పరిష్కారం కొఱకు కృషి : డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు




వరదయ్యపాలెం, సెప్టెంబర్ 29(శ్రీచక్ర):వరదయ్యపాలెం,కురింజలం గ్రామ పంచాయతీ నందు కురింజలం ఎస్ టీ కాలనీ నందు పౌరహక్కుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్ ఐ నల్లయ్య ఈ కార్యక్రమంకు అధ్యక్షత వహించారు.పౌరుల హక్కులు, బాధ్యతలపై సమాజంలో మరింత అవగాహన పెంచడం, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం అవసరమని డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు అన్నారు.పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి ఒక్కరూ తమ హక్కులపై అవగాహనతో పాటు, వాటి వినియోగంలో చురుకుగా ఉండాలని పిలుపునిచ్చారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొఱకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని పేర్కొన్నారు.హక్కులపై అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొంటుందని, పౌరుల సమస్యలను పరిష్కరించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని గుత్తి త్యాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో త్రాగునీటి సౌకర్యం కొఱకు బోరు కు పైప్ లైన్ లింక్ ఇవ్వాలి అని,రేషన్ షాప్ కొఱకు సుమారుగా 7 కిలోమీటర్లు వెళ్లి రావాల్సి వస్తుందని,తమకు అందుబాటులో రేషన్ ఏర్పాటు చేయాలని సభ దృష్టికి తీసుకొచ్చారు.సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు.వి ఆర్ ఓ మోహన్ మినిట్ బుక్ లో ప్రతి విషయాన్ని నమోదు చేశారు.ఏపీఓ గణేష్ జాతీయ ఉపాధి హామీ పథకం గురించి వివరించారు.వెలుగు పథకం గురుంచి వెలుగు సీసీ వివరించారు. పోలీస్ శాఖ నుండి హెచ్ సి సాయిబాబు రక్షణ శాఖా గురించి వివరించారు. ఎఫ్ ఏ లక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం...,గ్రామస్థులకు సూచనలు అందజేస్తున్న తహసిల్దార్ కే.జే జే రావు...,

కోట సెప్టెంబర్ 29 (శ్రీచక్ర): కోట మండలంలోని రుద్రవరం ఎస్సీ కాలనీ నందు సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని స్థానిక మండల తాహాసిల్దార్ కటారి జయ జయ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.అందులో భాగంగా గ్రామస్థులు రోడ్లు,కరెంట్,డ్రైనేజీ కాలువలు,సైక్లోన్ షెల్టర్ అవసరమని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు జయ జయ రావు మాట్లాడుతూ అంటరాని తనం నిర్మూలన కు ఏమి జాగ్రత్త లు తీసుకోవాలో గ్రామస్తులకు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఏఈ హౌసింగ్, ఐసీడిఎస్ సూపర్వైజర్,అగ్రికల్చర్, ఎంపీడీఓ దిలీప్ కుమార్,ఇరిగేషన్ వర్క్ ఇనస్పెక్టర్,తహసీల్దార్ కే.జయ జయ రావు,వీఆర్వో వి ఆర్ ఓ,సచివాలయం సిబ్బంది హాజరైనారు.



# అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలి :జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, సెప్టెంబర్ 29 ( శ్రీచక్ర): అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 2, కలెక్టరేట్ ఏవో వద్ద 3, జిల్లా రిజిస్ట్రార్, డిఎంహెచ్ఓ, డిఆర్డిఏ పిడి, పంచాయతీ రాజ్, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని, ఎక్కడైనా ఐవీఆర్ఎస్ ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేదని ఫిర్యాదులు వస్తే సంబంధిత సచివాలయ సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. జడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్ లు ఈ అంశంపై పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, సెప్టెంబర్ 29 ( శ్రీచక్ర): అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండఆర్డీఓ వద్ద 2, కలెక్టరేట్ ఏవో వద్ద 3, జిల్లా రిజిస్ట్రార్, డిఎంహెచ్ఓ, డిఆర్డిఏ పిడి, పంచాయతీ రాజ్, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని, ఎక్కడైనా ఐవీఆర్ఎస్ ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేదని ఫిర్యాదులు వస్తే సంబంధిత సచివాలయ సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. జడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్ లు ఈ అంశంపై పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం:కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, సెప్టెంబర్ 29 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 79 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఎయిడెడ్ స్కూల్ లో టీచర్ , క్లర్క్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి కర్నూలు కు చెందిన మాధవప్ప రూ. 14.50 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, ఎల్. వెంకయ్య నగర్ కు చెందిన కె. దొరస్వామి ఫిర్యాదు చేశారు. నేను బి. టెక్ చేశాను. ఒక ఫేక్ కాల్ వచ్చింది. పైథాన్ డెవలర్ గా ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని, ఇంటర్వ్యూ అని , బయోడేటా ప్రొఫైల్ ఎంపిక చేశామని, వివరాలు అడిగి తీసుకున్నారు. ఆక్సిస్ బ్యాంక్ ఖాతా ఒపెన్ చేయించి, ఫీజు ల పేరుతో రూ. 12,500 కట్టించుకుని సైబర్ నేరగాళ్ళు మోసం చేశారని కర్నూలు, మద్దూర్ సుబ్బారెడ్డి నగర్ కు చెందిన సోహేల్ ఫిర్యాదు చేశారు. నా సంతకాలతో రూ. 20 లక్షలకు నకిలీ ప్రాంసరినోట్లు సృష్టించి కుట్ర పూరితంగా మోసం చేస్తున్న నన్నూరు లో పని చేస్తున్న ఆదినారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ కు చెందిన జి. రామేశ్వరరెడ్డి ఫిర్యాదు చేశారు. మా అమ్మ నాగమణి (38) ఒక వారం రోజుల నుండి కనపడుట లేదని ఆచూకి తెలిపి న్యాయం చేయాలని , బుధవార పేటకు చెందిన ఒక ఆటో డ్రైవర్ పై అనుమానం ఉందని న్యాయం చేయాలని కర్నూలు బుధవార పేటకు చెందిన కుమారుడు గణేష్, కూమార్తె రాణి ఫిర్యాదు చేశారు. పొలంలో కంది, సజ్జ పంటను వేసుకున్నాము. చేతికి వచ్చిన పంటను కోత కోసే లోపు బాజిగిరితో కలిసి కొందర వ్యక్తులు దౌర్జన్యంగా మా పంటను కోసుకుని వెళ్ళారని నష్టం పరిహారం ఇప్పించాలని గోనెగండ్ల మండలం, పెద్దనాటూరు గ్రామానికి చెందిన దస్తగిరి ఫిర్యాదు చేశారు. నాకు ముగ్గురు కుమారులు , నా రెండవ కుమారుడు టి. కుమార్ ఆస్తి గురించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, రాఘవేంద్ర నగర్ కు చెందిన సుబద్రమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలుజిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

## పదవి వీరమణ పొందిన ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, ఎఎస్ఐ శివరామి రెడ్డిలను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, సెప్టెంబర్ 29 (శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు, సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈ సంధర్బంగా సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పదవి వీరమణ పొందిన ఆర్మ్డు రిజర్వుడుకు చెందిన డిఎస్పీ కె. భాస్కర్ రావును , వెల్దుర్తి పియస్ కు చెందిన ఎఎస్ఐ బి. శివరామిరెడ్డిలను జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐలు తేజమూర్తి, కేశవ రెడ్డి, శివశంకర్, గుణశేఖర్ బాబు, వేణుగోపాల్, ఆర్ ఐలు జావేద్ , నారాయణ, ఆర్ ఎస్సైలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు నగర అభివృద్ధిలో రవీంద్ర విద్యాసంస్థల భాగస్వామ్యం

కర్నూలు, సెప్టెంబర్ 29 (శ్రీచక్ర): కర్నూలు నగర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు రవీంద్ర విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు వచ్చింది. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య, చైర్మన్ జి.వి.యం. మోహన్ కుమార్, సీఈఓ జి. గోపీనాథ్ , వైస్ చైర్మన్ జి. వంశీధర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథని సోమవారం కలిసి నగర సుందరీకరణలో మా సంస్థ తరఫున ముందుండి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమం రాష్ట్ర మంత్రి టి. జి. భరత్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా చేపట్టబడింది. ఇంతకుముందు రవీంద్ర విద్యాసంస్థల యాజమాన్యం మంత్రివర్యులను కలిసి ఈ ప్రణాళిక గురించి వివరించగా, ఆయన ఈ కార్యక్రమాన్ని స్వాగతించి అభినందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో, కర్నూలు నగరాన్ని కూడా వైజాగ్ వంటి మహానగరాల సరసన నిలిపే లక్ష్యంతో పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మన కర్నూలు నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దే కృషిలో భాగస్వాములుగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. మీరు మాకు ఒక మంచి అభివృద్ధి టాస్క్ అప్పగిస్తే, దాన్ని పూర్తి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం," అని వారు అన్నారు.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## పత్తి రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని





కల్లూరు, సెప్టెంబర్ 29 (శ్రీచక్ర): ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి సేన్లు..నష్ట పోయిన పత్తి రైతులను పరామర్శించి పత్తి, పొగాకు రైతులకు నష్ట పరిహారం తక్షణమే కూటమి ప్రభుత్వ చెల్లించాలనిసోమవారం వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి. మండలంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఉల్లి, పత్తి పంటలను పరిశీలించారు. రైతుల పొలాల్లో నీటిముగ్గులో కూరుకుపోయిన పంటలు, కూలిపోయిన మొక్కలు, పాడైపోయిన పంటల స్థితిని రైతులు స్వయంగా ఆయనకు వివరించారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న అయన ప్రభుత్వ తీరును ఎండగట్టిన కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి. పంట పొలాల్లో నీరు ఉండడం ఈ వర్షానికి పత్తి కాయలు బూజు పట్టి కూలిపోయాయి రైతుకు ఏ విధంగా కూడా న్యాయం జరగని పరిస్థితి. రైతులకు ఎరువులు, విత్తనాలు, సాగు కోసం అవసరమైన ఇతర వస్తువులు అందించడా తక్షణ సహాయ చర్యలు తీసుకోవడం ద్వారా రైతులు భవిష్యత్తులో వ్యవసాయ కార్యకలాపాలను సక్రమంగా కొనసాగించగలరని అన్నారు.అదే మా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రాఫ్ఇన్సూరెన్స్ కింద ఆర్ బి కి సెంటర్లలో ప్రతి ఒక్క రైతు ఒక్క రూపాయి కడితే వారి భూములు కూడా ఇన్సూరెన్స్ ఇచ్చిన ఘనత మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారిది అని రైతులందరూ మర్చిపోవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగుదేశం నాయకుడు మాట్లాడుతున్నారు వైసిపి వాళ్లకు పని లేక తిరుగుతున్నారు అని. తెలుగుదేశం నాయకులను ఒకటే కోరుతున్నాను.. మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన రైతులకు న్యాయం చేయండి..మీరు ఒక్కసారి రైతుల ముందరికి రండి పోదాం.. ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో రైతులు ఏవిధంగా ఉన్నారు.. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం వచ్చిన సంవత్సరం నరలో రైతులు పరిస్థితి ఏందో చూడండి..మీరు ఏ గ్రామము మీరే చెప్పండి అదే గ్రామంలోకి పోదాం రైతులతో మాట్లాడుదాం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం బాగుందా రైతులకు తెలుగుదేశం గవర్నమెంట్ బాగుందా చెప్తే మీరు చెప్పినట్టు రైతులు తెలుగుదేశం ప్రభుత్వం బాగుందని చెప్తే మీకు ఫుడ్ దగ్గర అసలు చెప్తాం. ఒకసారి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ దానికి రేటు లేకపోతే టమోటా మరియు ఉల్లి కూడా కేజీ ?100 అమ్మిన పరిస్థితి సామాన్య ప్రజలు అన్యాయం అయిపోతారు అని ఉల్లి ఎంత రేటు పెట్టి కొనలేరు అని రైతు బజార్లలో మొత్తం సబ్సిడీ రేట్లు ఇప్పించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక యూరియా దొరకడం లేదు. తెలుగుదేశం నాయకులకు మీరు ఏది చెప్తే అది రాసే మీడియా పత్రికలు మీ చేతిలో ఉన్నాయనుకుంటే మీడియా మేనేజ్మెంట్ ను కోరుకునేది ఒకటే నిజ నిజాలు రాయండి ప్రజల్లోకి రండి రైతుల విషయాలు ఒకసారి ఆలోచించండి రైతులకు ఏ అన్యం జరిగింది అనేది చూడండి. మార్కెట్ యార్డులలో చూస్తే 300, 400 రూపాయలు రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. దానికి వాళ్లకు కమిషన్ వసూలు చేయడం మొత్తం 1200 కూడా నాలుగు పర్సెంట్ పెట్టి 2% అంటే ఏ విధంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారో చూడండి.తెలుగుదేశం ప్రభుత్వంలో వడ్లు ఎవ్వరు కూడా కొనలేని పరిస్థితి ఆరోజు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 2000 నుంచి 200500 రూపాయలు అమ్మిన పరిస్థితి ఉంది. రైతు ఏ విధంగా బతకగలడు ఒకసారి ఆలోచించండి రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది తప్ప. రైతు కడుపు కాలీ రైతు ఆక్రోషపడి మాకు ఏంది ఈ పరిస్థితి అని రైతు ఆలోచన చేస్తే మా రాష్ట్రం కానీ మన దేశం కానీ బాగుపడదు. వ్యవసాయం దండగ అనుకుంటే మాత్రం వ్యవసాయం లేకపోతే మన పుట్టిన దానికి తిండి గింజలు లేని పరిస్థితి వస్తుంది అటువంటి రైతులను ఆదుకోవాలి. 16వ తారీకు కర్నూలు జిల్లాకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు వస్తున్నారు.. కాబట్టి ఒకసారి నరేంద్ర మోడీ గారికి కూడా ఈ యొక్క గ్రామాల రైతుల పరిస్థితి రైతులకు జరుగుతున్న అన్యాయం చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులకు ధైర్యం కల్పిస్తూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందన్నారు.రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుసేనాపురం గ్రామం రైతులు మరియు ఓర్వకల్లు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం దశలోనే ఆధ్యాత్మికత ను అలవర్చుకోవాలి




కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబర్ 29 (శ్రీచక్ర) : బాల్యం నుండె పిల్లల్లో దేవుని పట్ల భక్తి ఆసక్తులను పెంపొందించాలని నంద్యాల డయోసీస్ బిషప్ రైట్ రేవ సంతోష్ ప్రసన్న రావు అభిప్రాయపడ్డారు. స్థానిక కాల్స్ జూనియర్ కాలేజ్లోని సమావేశ హాల్లో చైల్డ్ ఏవంజలిజం ఫెలోషిప్ ఆఫ్ ఇండియా కర్నూలు శాఖ ఏర్పాటు చేసిన మూడు రోజుల గుడ్ న్యూస్ కాంప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా బిషప్ సంతోష్ మాట్లాడుతూ పిల్లలు ఆధ్యాత్మికత వైపు మల్లించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. బైబిల్లో తెలిపిన విధంగా పిల్లలు దేవుని పట్ల భయ భక్తులతో ఎదగాలన్నారు. అనంతరం బిషప్ సతిమని భ్యులా మాట్లాడుతూ పిలల్లో ఆధ్యాత్మికత పెంపొందిస్తే వారు భక్తి శ్రద్ధలతో పెరిగి భావి భరత పౌరులుగా తీర్చబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ రైట్ రేవ సంతోష్ ప్రసన్న రావు, ఎస్టిబిసి కాలేజీ కరెస్పాండంట్ ఆర్.ఆర్.డి. సజీవ రాజు, సీఈఎఫ్ డైరెక్టర్ ప్రభుదాన్, సీసీ చర్చి ప్రతినిధులు అనిల్ నాథ్, విజయ్ కుమార్, జోసఫ్ రావు, ఉపాధ్యాయులు, సుమారు 500 మంది పిల్లలు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో శ్రీ మంచాలమ్మ

మంత్రాలయం, సెప్టెంబర్ 29,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో, శ్రీ మంచాల మ్మకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేసి పవిశేష పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా సరస్వతీ దేవి అలంకరణలో ఉన్న శ్రీ మంచాల మ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం సెప్టెంబర్ 30 2025

## కేంద్ర ప్రభుత్వం సడలించిన జిఎస్టి తో పాడి రైతులకు లాభం

జీలుగుమిల్లి సెప్టెంబర్ 29 ( శ్రీ చక్ర) కేంద్ర ప్రభుత్వం పాడి రైతులకు పశు సంవర్ధక రంగానికి 12% నుండి 5% జిఎస్టి తగ్గింపుతో రైతులకు పాలు. మాంసం. చాఫ్ కట్టర్లు. బయోగ్యాస్ ప్లాంట్ మరియు పశు వైద్య ఔషధాలు వ్యాక్సిన్లులపై 5% జీఎస్టీ ని పూర్తిగా రద్దు చేయడం తో పాడి రైతులకు ఎంతో ఆదాయం చేకూరుతుందని ప్రాంతీయ పశు వైద్య శాల అధికారి సాయిబుచ్చారావు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరు పోలీసు కుటుంబాలకు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత........





భీమవరం సెప్టెంబర్ 29 (శ్రీ చక్ర.)పోలీసు శాఖలో నిబద్ధతతో పనిచేస్తూ దురదృష్టవశాత్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ల కుటుంబాలకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అద్నాన్ నయీం అస్మి, సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మృతి చెందిన సిబ్బంది వివరాలు:1. పీసీ:1415 పి. శ్రీహరి : తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ 2025 జూన్ 7 తేదీన అనారోగ్య కారణంగా మరణించారు.2. పీసీ:450 జి. సురేంద్రనాథ్ అత్తిలి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ -2025 జూన్ 9వ తేదీన అనారోగ్య కారణంగా మరణించారు.మరణించిన ఇద్దరు పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులను ఎస్పీ పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్ట సమయంలో పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అడిషనల్ కార్పస్ ఫండ్ నుండి ? 1,00,000/- రూపాయలు, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా డీసీస్డ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ నుండి ? 1,00,000/- రూపాయలు మొత్తం ? 2,00,000/- (రెండు లక్షల రూపాయలు) చొప్పున ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో అందజేశారు.పోలీసు సిబ్బంది సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని, విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు అండగా నిలవడం పోలీసు శాఖ యొక్క ప్రథమ బాధ్యత అని ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)వి. భీమారావు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , పోలిసు అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.హెచ్.మోజేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడ డీ ఎస్ ఎ ను సందర్శించిన స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



పోలవరం సెప్టెంబర్ 29 ( శ్రీ చక్ర) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ ఆూం ను సందర్శించిన ఏపీ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్లు కొవ్వాసు జగదీశ్వరి మరియు ×బుచ్చిరాజు రమణారావు . ఏరా బత్తుల రవీంద్ర తూర్పుగోదావరి జిల్లా డిఎస్డివో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కోవాసు జగదీశ్వరి ని పూలగుచ్చంతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్లు ×ఆూం ను పూర్తిగా సందర్శించి రిపోర్ట్ తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కోచ్ లు, క్రీడా సంబంధిత అధికారులు మరియు కమిటీ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.



# కుయ్యేరులో వైభవంగా మహచండీ హోమాలు

**శ్రీమహ చండీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం భారీగా తరలివచ్చిన భక్తులు**








కాజులూరు,29( శ్రీచక్ర)శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహచండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో గ్రామానికి చెందిన 20 మంది జంటలు (దంపతులు) ఇక్కడ మహా చండీ హోమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో హోమాలు నిర్వహించారు. ద్రాక్షారామ యానం ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న శ్రీ మహాలక్ష్మమ్మ తల్లి ఆలయంలో మొట్ట మొదటిసారిగా ప్రారంభించి శరన్నవరాత్రులకు శ్రీకారం చుట్టారు . ఈసందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు గత ఏడు రోజుల నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కన్నులు పండుగ జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఆడపడుచులు భారీగా తరలివచ్చి అమ్మవారికి కుంకుమ పూజ , అభిషేకాలు, చేసి స్థానికంగా రెండు చోట్ల ఏర్పాటు చేసిన మహా చండీయాగంలో పాల్గొన్నారు.మహచండీయాగంలో పాల్గొనే భక్తులకు సౌకర్యార్థం కోసం నామమాత్రపు పీజుతో చండీయాగంలో ఉపయోగించే సామాగ్రిని ఆలయ కమిటీ సమకూర్చింది.కాగా మొదటిరోజు కలశస్థాపనతో గ్రామానికి చెందిన కొర్ల రాంబాబు దంపతులు, నంది కోళ్ల నాగేశ్వరరావు దంపతులు ప్రారంభించగా 11 రోజులపాటు జరిగే ఈశరన్న వరాత్రి ఉత్సవాల్లో ఉదయం సాయంత్రం వీరు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. పులిహోర, గారెలు,సీరాన్నం, ఉప్మా, సేమియా వంటి పలురకాల వంటకాలు అమ్మవారికి ప్రసాదంగా నైవేద్యం పెట్టి ఇక్కడకు తరలివచ్చిన భక్తులకు వితరణ చేశారు. కాగా గ్రామంలో గత పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు విజయదశమి రోజున భారీగా సంబరాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సన్నాహాలు చేస్తుందని కమిటీ సభ్యులు కొర్ల రాంబాబు ఈ సందర్భంగా ఆంధ్రప్రభ కు తెలియజేశారు.

# అవినీతిని ఉపేక్షించేది లేదు

**జగనన్న లేఅవుట్ల అక్రమాలుపై నిగ్గు తేల్చి, క్రిమినల్ కేసులు పెడతా ప్రజలకు జవాబుదారీతనంగా ఉందాం.**
**పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలనే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం**
**సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పిస్తాం**
**జీఎస్టీ తగ్గింపుతో ప్రజలపై భారం తగ్గుతోంది**
**కౌన్సిల్ సమావేశంలో అధికారులు, కాంట్రాక్టర్ల పై మంత్రి ఆగ్రహం**







రామచంద్రపురం, సెప్టెంబర్ 29( శ్రీచక్ర)రామచంద్రపురం నియోజవర్గం వెల్ల గ్రామంలోని జగనన్న లేఔట్ ల పై వస్తున్న ఫిర్యాదులపై, జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి, దోషులపై క్రిమినల్ కేసులు పెడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం పురపాలక సంఘం చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 3 వ వార్డ్ జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్ జగనన్న లేఔట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై సభలో మంత్రి కు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో 509 మంది లబ్ధిదారులకు స్థలాలు కేటాయించారని, కేటాయింపుల్లో, రుణాల మంజూరులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. దీనికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డి ఈ సుంకర రాంబాబు గృహ నిర్మాణం పై సభకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఏ ఒక్క లబ్ధిదారులకి అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోబోనని, అవినీతి జరిగితే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు వెనకాడేది లేదని హెచ్చరించారు. త్వరలోనే లబ్ధిదారులు కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి నిజా నిజాలు నిగ్గు తేలుస్తామన్నారు. రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా 14 మాసాల కూటమి ప్రభుత్వ హయాంలో సుమారు రూ.140 కోట్లు నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేసామన్నారు. మరో రూ.106 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనల సిద్ధం చేశామన్నారు. మరో రూ.10 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని, పనులు వివిధ దశలలో ఉన్నాయన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామం, కోటిపల్లిలో సుమారు రూ.4 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో భర్తలను కోల్పోయి దినస్థితిలో ఉన్న 130 మంది వితంతు మహిళలకు ఉపాధి కల్పన దిశగా కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములై సహకరించాలని కోరారు. కక్ష సాధింపులకు తావు లేకుండా, పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందిస్తున్నామన్నారు. అలాగే రామచంద్రపురం, కాజులూరు, కె.గంగవరం మండలాల్లో సి ఎస్ ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఇప్పటికే అత్యాధునిక అంబులెన్స్, త్రాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ విషయంలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి దక్కేలా చూస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా, అలాగే ప్రోటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ ధరలపై ప్రజల్లో, వ్యాపారుల్లో అవగాహన కలిగేలా ప్రభుత్వం సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అక్టోబర్ 19 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, రాష్ట్రంలో 60 వేల సమావేశాలు నిర్వహించి, సుమారు 1.60 కోట్ల కుటుంబాలను కలవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మాదిరిగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ జిఎస్టి పొన్నం సత్యనారాయణ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను సమావేశంలో వివరించారు. చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, ఇతర అధికారులు, వార్డు కౌన్సిలర్లు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటూ పలువురు వైసీపీ కౌన్సిలర్లు సభలో పేర్కొనడం గమనార్హం.

# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

**(మీకోసం) కార్యక్రమం. ,ప్రజా పిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ........నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 13 అర్జీల స్వీకరణ.......-జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి.**





భీమవరం సెప్టెంబర్ 29( శ్రీ చక్ర)ప్రజా పిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీకోసం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 13 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మదున్నీషా ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు ఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన



ధర్మవరం సెప్టెంబర్ 27 రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఈనెల 28వ, 29వ, 30వ తేదీలలో ధర్మవరం, అనంతపురంలలో పర్యటించనున్నారని మంత్రి నియోజకవర్గ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 28 ఆదివారం రోజున ఉదయం 10:00 గంటలకు అనంతపురం శ్రీ చిరంజీవి రెడ్డి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన నమోవనం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1:00గంట వరకు అనంతపురం హోటల్ అలెగ్జాండర్ లో ఏర్పాటుచేసిన గుర్రం జాషువా కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 2:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సెప్టెంబర్ 29 సోమవారంకార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో 100 ఇమేజ్ గైడెడ్ పీసీఐ లు, 500 యాంజియోప్లాస్టీ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఉదయం 10:00 గంటలకు అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన సంబరాల్లో పాల్గొంటారు.మధ్యాహ్నం 3:00 గంటల నుండి సమావేశంలో పాల్గొంటారు.సెప్టెంబర్ 30 మంగళవారంఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో పలు శాఖాపరమైన అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు అని తెలిపారు. కావున మంత్రి పర్యటనను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

# బాలకృష్ణ తో డ్యామేజ్..

హైదరాబాద్, సెప్టెంబర్ 29, ఇటీవల ఏపీలో జరిగిన రాజకీయ పరిణామాలతో పరిస్థితి మారింది. ముఖ్యంగా శాసనసభలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కలకలం రేగింది. ఈ ఎపిసోడ్ మొత్తాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంటుంది. ఎప్పటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై సినీ పరిశ్రమకు ఉన్న అభిప్రాయాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. మరోవైపు కుల రాజకీయాన్ని తెరపైకి తెస్తోంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ ఘటనపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వివాదానికి కారణమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్పందించారు. తన వ్యాఖ్యలతోనే అపార్థాలు చోటుచేసుకున్నాయని.. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కోరారు. మరోవైపు చిరంజీవితో మాట్లాడేందుకు కొందరు ప్రముఖులు సైతం రంగంలోకి దిగినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఏపీ సీఎం చంద్రబాబు మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అవుతారని తెలుస్తోంది.సాధారణంగా నందమూరి బాలకృష్ణ అసెంబ్లీకి హాజరు కారు. చాలా అరుదుగా వస్తారు. అటువంటిది వచ్చి రాగానే ఈ అంశం పై మాట్లాడుతూ రచ్చ చేశారు. అయితే వాస్తవానికి నందమూరి బాలకృష్ణ స్పందనలో తప్పులేదు. కానీ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చి.. అప్పట్లో ఎవరూ గట్టిగా అడగలేదని అనేసరికి చిరంజీవి స్పందించాల్సి వచ్చింది. తన కోరిక మేరకు మాత్రమే అప్పట్లో టిక్కెట్ ధరల పెంపునకు వైసీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మాత్రమే చెప్పారు. అయితే అది మొదలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అప్పట్లో చిరంజీవి విషయంలో జగన్మోహన్ రెడ్డి సోదర భావంతో మెలిగేవారని.. సినీ పరిశ్రమకు చాలా రకాల సహాయం చేశారని ప్రచారం చేయడం ప్రారంభించింది. అదే సమయంలో కూటమి పార్టీలో కీలక భాగస్వామిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తి ఇరకాటంలో పడ్డారు. ఇటువంటి విషయాల్లో దూకుడుగా స్పందించే ఎమ్మెల్సీ నాగబాబు సైతం సైలెంట్ అయ్యారు. అయితే ఈ మొత్తం పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందుకే చంద్రబాబు రంగంలోకి దిగనున్నారు. నేరుగా మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అయి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టనున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన

## చిరంజీవితో చంద్రబాబు భేటీ!

తర్వాత చాలా సార్లు చంద్రబాబును కలిశారు చిరంజీవి. వివిధ వేదికల వద్ద కలిసినప్పుడు ఈ ఇద్దరూ పరస్పరం గౌరవించుకున్నారు. చిరంజీవిని చంద్రబాబు ఎక్కువగా అభిమానించారు. అదే సమయంలో చిరంజీవి సైతం చంద్రబాబును చాలా గౌరవభావంతో చూసేవారు. మరోవైపు తన సోదరుడు పవన్ కళ్యాణ్ కూటమిలో కీలక భాగస్వామి కావడంతో చిరంజీవి సైతం చాలా బాధ్యతగా మెలిగేవారు. అందుకే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే ప్రస్తుతం ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా ఉన్నారు చిరంజీవి. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో నిత్యం మాట్లాడుతూ ఉండేవారు. పరిశ్రమలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నడుచుకునేవారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న తప్పిదాలు జరిగాయి. అయితే పరిశ్రమ కోణంలో నందమూరి బాలకృష్ణ మాట్లాడారు. కానీ ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా కూటమికి డ్యామేజ్ చేస్తున్నాయి. అందుకే దిద్దుబాటు చర్యల్లో భాగంగా చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగుతారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవితో సమావేశంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను సైతం ఇబ్బంది పెట్టిందని సభలో వ్యాఖ్యానించారు కామినేని శ్రీనివాస్. అప్పట్లో టిక్కెట్ ధర పెంపు అనేది మెగాస్టార్ చిరంజీవి గట్టిగానే అడిగితేనే జగన్ ఒప్పుకున్నట్లు కామినేని ప్రకటించారు. దానికి కౌంటర్ ఇచ్చారు నందమూరి బాలకృష్ణ. అప్పట్లో జరిగింది ఇది అంటూ చెప్పే క్రమంలో.. చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ స్పందించారనేది తప్పు అని.. అప్పట్లో ఎవరు గట్టిగా అడగలేదని.. పైగా చిరంజీవికి అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు బాలకృష్ణ. అయితే తన పేరు ప్రస్తావనకు తీసుకురావడంతో చిరంజీవి విదేశాల నుంచి స్పందించారు. నాడు ఏం జరిగింది అనే దానిపై ప్రకటనలో పేర్కొన్నారు. అప్పట్లో సినీ ప్రముఖుల విన్నపం మేరకు మాత్రమే తాను జగన్మోహన్ రెడ్డిని అందరినీ తీసుకెళ్లి కలిశానని.. దాని ఫలితమే వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి లాంటి సినిమాలకు టిక్కెట్ల ధర పెంపు అనుమతి అంటూ చెబుతూ ముగించారు.అప్పటినుంచి వివాదం చినికి చినికి గాలి వానలా మారి.. చిరంజీవికి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలన్న స్థితికి చేరుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అప్పట్లో సినీ పరిశ్రమకు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డిని చెప్పుకొచ్చారని.. ఆ ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. ఇదంతా

టీడీపీ కూటమి పని అని తేల్చి చెప్పే ప్రయత్నం చేసింది. చిరంజీవిని టార్గెట్ చేసుకున్న బాలకృష్ణ క్షమాపణ చెప్పాల్సిందేనని చెప్పింది. చిరంజీవి పట్ల జగన్మోహన్ రెడ్డి తన అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారని గుర్తుచేసింది. తద్వారా కూటమిలో విచ్ఛిన్నం తేవాలని చూసింది. సామాజిక రంగు కూడా దీనికి పులుముకుంది. దీంతో సీఎం చంద్రబాబు సైతం అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం నడిచింది. అయితే ఇంతటి వివాదానికి కారణమైన కామినేని శ్రీనివాస్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్లు.. అపార్థాలకు కారణమైన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలను రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేయడం విశేషం. దీంతో ఈ వివాదానికి కొంతవరకు ఎండ్ కార్డు పడినట్టే.

## కూటమికి దూరమౌతున్న కాపు వర్గం

కాకినాడ, సెప్టెంబర్ 29,ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ఏదో ఒక రూపంలో విపక్షానికి కాల కలసి వస్తుందని భావించి ఉంటారు కానీ.. అందులో టీడీపీ నేత, చంద్రబాబు నాయుడు బామ్మర్ది బాలకృష్ణ రూపంలో తమ పార్టీకి హైప్ వస్తుందని వైసీపీ నేతలు ఊహించి ఉండరు. వైసీపీకి ఎటూ దారి తోచని స్థితిలో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్ పార్టీకి ఒక మార్గం చూపినట్లయింది. ఇటీవల నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాల్లో చేసిన వ్యాఖ్యలు కూటమి పార్టీలో కలతలు ఎత వరకూ పెడతాయో తెలియదు కానీ, వైసీపీకి మాత్రం కొండంత బలం చేకూర్చాయని చెప్పాలి. జగన్ సైకోగాడంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు కొంత బాధ కలిగించవచ్చు కానీ, అదే సమయంలో బాలయ్య చిరంజీవి పై చేసిన కామెంట్లు తమకు కలసి వచ్చేటట్లుగా ఉన్నాయని తెగ ఖుషీ ఫీలవుతున్నారు. గతంలో జగన్ పై చేసిన ఆరోపణలన్నీ ఒక్కసారిగా బాలయ్య తెలిసీ తెలియకుండా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రయోజనం కల్పించాయి. ఎందుకంటే గత ఎన్నికల సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ జగన్ వద్దకు వెళ్లినప్పుడు తన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవిని అవమానించారని పదే పదే ఆరోపించారు.జగన్ యాటిట్యూడ్ అదేనని, సాక్షాత్తూ చిరంజీవినే అవమానిస్తే ఇక సామాన్యుల మాటేమిటని ప్రశ్నించారు. కానీ అప్పుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఖండించని చిరంజీవి నేడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కొంత ఘాటుగానే స్పందించారు. జగన్ తనను సాదరంగా ఆహ్వానించారన్నారు. తనను అవమానించలేదని చిరంజీవి చెప్పడంతో వైసీపీకి పవన్ కల్యాణ్ గతంలో చేసిన ఆరోపణలు అబద్ధమని తేలిపోయింది. మరొకవైపు బాలయ్య చేసిన వ్యాఖ్యలతో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన నేతలపై కూడా అక్కడ కాపు సామాజికవర్గం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ అన్ని మాటలు చిరంజీవిని అన్నప్పటికీ జనసేన మంత్రులు అసెంబ్లీలో ఉండి ఎందుకు ఖండించలేదని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో రాయలసీమలోని బలిజ సామాజికవర్గం నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్, నాగబాబు లు కూడా ఈ విషయంపై స్పందించకపోవడంతో పాటు టీడీపీ ముఖ్యనేతలు కూడా కనీసం ఆ వ్యాఖ్యాలపై చిరంజీవికి అనుకూలంగా కామెంట్స్ చేయకపోవడంపై కాపు సామాజికవర్గం నేతలతో పాటు చిరంజీవి అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. సోషల్ మీడియాలో ఇది కనిపిస్తుంది. అందుకే వైసీపీతమఅధినేతను సైకోఅనిఅన్నప్పటికీ బాలయ్య చేసిన వ్యాఖ్యలతో వాతావరణం తమకు అనుకూలంగా మారిందన్న లెక్కలు వేసుకుంటున్నారు.

## త్వరలో టీడీపీ కమిటీలు


గుంటూరు, సెప్టెంబర్ 29, టీడీపీ రాష్ట్ర కమిటీ ఎలా ఉండబోతోంది.. ఎవరెవరికి ఈ సారి అవకాశాలు ఉంటాయి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు త్వరలో టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ మొదలయింది.. ఆ దిశగా ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సమావేశాలు ముగిసాయి. అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి? టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు..క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరులోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది.. దీంతో పాటు త్వరలో జిల్లా కమిటీలను పూర్తి చేసి ఆ తర్వాత రాష్ట్ర టీడీపీ కార్యవర్గం ఏర్పాటుపై దృష్టి పెట్టనుంది టీడీపీ అధిష్టానం.. ఆ క్రమంలో రాష్ట్ర టీడీపీ కమిటీకి సంబంధించి పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా కమిటీలు పూర్తి చేసి వెంటనే స్టేట్ కమిటీలపై దృష్టి పెట్టనున్నారు. యువత, మహిళలకు ఎక్కువగా అవకాశాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.. యువతను బాగా ఎంకరేజ్ చెయ్యాలనే అలోచనలో పార్టీ అధిష్టానం ఉందంట. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోందంట.. ఎన్నికల సమయంలో పార్టీకి సేవలు అందించిన వారికి , టికెట్లు రానివారు.. అదే విధంగా మహిళలకు ఈసారి కమిటీల్లో ప్రాధాన్యత దక్కనుంది. కార్యకర్తలుగా కెరీర్ ప్రారంభించి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు అవకాశాలు రానున్నాయి. సీఎం చంద్రబాబు కూడా ఇదే అంశాన్ని నేతలకు చెబుతున్నారు. పార్టీతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి గురించి ఆరా. పార్టీ పదవులు తీసుకోడానికి ఎవరెవరు సుముఖత వ్యక్తం చేస్తున్నారు? ఎవరు నామినేటెడ్ పదవులు అడుగుతున్నారనే అంశంపై కూడా హైకమాండ్ స్పష్టత

# లంచాలు తీసుకొని అభివృద్ధి చేస్తున్నా..

## వైరల్ గా మారిన కామెంట్స్

ఏలూరు, సెప్టెంబర్ 29, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల తీరు ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు కూటమిలో క్రమశిక్షణను ప్రశ్నిస్తున్నాయి. శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. జగన్ హయాంలో సినీ ప్రముఖులు కలిసినప్పుడు జరిగిన పరిణామాలపై స్పందించారు. ఎగతాళిగా మాట్లాడారు. చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో మెగా అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే ఈ వివాదం పై సీఎం చంద్రబాబు కూడా స్పందించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. సరిగ్గా ఇటువంటి సమయంలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల లంచాల పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రముఖ జర్నలిస్టు జాఫర్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల ఆదాయంపై ప్రశ్నించారు. అయితే దీనిపై మనసులో ఉన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు బొలిశెట్టి. తనతో పాటు నూటికి 99 మంది ఎమ్మెల్యేలు ఇలానే చేస్తున్నారు అంటూ ఆయన చెప్పుకు రావడం విశేషం. వాత పెట్టేది మేమే.. వెన్న పూసేది మేమే.. అలాగే ప్రతి అంశంలోనూ డబ్బుల లావాదేవీలు నడుస్తాయని చెప్పుకొచ్చారు. నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయల వరకు లంచాలు వస్తాయని బహిరంగంగానే ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎమ్మెల్యేలకు ఎక్కువగా ఆదాయం సమకూరుతోందని? తనకు కూడా అదే మాదిరిగా వచ్చిందని బొలిశెట్టి నిర్మొహమాటంగా చెప్పడం విశేషం.అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలు కూటమిని ఇరకాటంలో పెడుతున్నాయి. ప్రస్తుతం మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో మెలగాలని మూడు పార్టీల నాయకత్వాలు సూచించాయి. కానీ ఎమ్మెల్యేలు స్వేచ్ఛకు మించి మాట్లాడుతున్నారు. తమ పార్టీలతో పాటు కూటమికి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే బొలిశెట్టి అలా స్పందించేసరికి.. సోషల్ మీడియాలో ఈ అంశం వైరల్ గా మారింది. తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు బొలిశెట్టి శ్రీనివాస్. అప్పట్లో అల్లు అర్జున్ సినిమా విషయంలో సైతం అతిగా స్పందించారన్న విమర్శ ఉంది. అప్పట్లో హై కమాండ్ గట్టిగానే హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు లంచాలు సహజం అన్నట్టు.. ఏకంగా ఓ మీడియా ఇంటర్వ్యూలోనే బొలిశెట్టి వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారుతోంది. మరి దీనిపై జనసేన నాయకత్వం, కూటమి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.నేను పదవిని అడ్డంపెట్టుకుని లంచాలు తీసుకుంటున్నా..దోచుకున్న సొమ్ముతో అభివృద్ధి చేద్దాం అని సిగ్గులేకుండా చెప్తున్నా నేను..

## టమాటా రైతుల కన్నీరు



కర్నూలు సెప్టెంబర్ 29, దసరాసమీపిస్తోంది. కూరగాయలతో పాటు నిత్యవసరాల అమ్మకాలు పెరిగాయి. వాటి ధరలు చూస్తుంటే మాత్రం మండిపోతున్నాయి. ముఖ్యంగా టమాటా ధర పాతిక రూపాయల కు పైగానే ఉంది. కానీ ఏపీలో ఆ ప్రాంతాల్లో మాత్రం కిలో 50 పైసలకే దొరుకుతుంది. రూపాయి ఇస్తామంటే రైతులు ఎగబడి ముందుకు వచ్చి అమ్ముతున్నారు. అయితే ధరల స్థిరీకరణ లేకపోవడం, యంత్రాంగం ముందు చూపు లేకపోవడం వంటి కారణాలతో పంట లభ్యమయ్యే చోట తక్కువ ధర పలుకుతోంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం అందనంత దూరంలో ఉంది. దీంతో టమాటా రైతు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు.ఏపీలో టమాటా పంటకు పెట్టింది పేరు కర్నూలు జిల్లా. జిల్లా వ్యాప్తంగా విరివిగా పండుతుంది టమాట. ప్రస్తుతం పంట అందుబాటులోకి వచ్చింది. దిగుబడి బాగా ఉంది. కానీ ధర మాత్రం పూర్తిగా పడిపోయింది. కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపలేదు. అయితే ధర విషయంలో చేదు అనుభవం ఎదురు కావడంతో రైతులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. మార్కెట్లో పోసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. టమాటా విక్రయాలు జరపకుండానే ఆరుగాళం కష్టపడే రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు. పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. ఈ క్రమంలో పంటలు పండించి అప్పుల పాలవుతున్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో కిలో టమాట పాతిక రూపాయల పై మాటే. కానీ కర్నూలు జిల్లాలో(రైతులు వద్ద టమాటా రూపాయికి కూడా అడగడం లేదు. ఇలా ధరల స్థిరీకరణ లేకపోవడంతో నష్టపోవడం రైతుల వంతు అవుతోంది. కనీసం గ్రామం నుంచి మార్కెట్ కు తీసుకొచ్చేందుకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు. అటువంటప్పుడు పంట సేకరణ ఎందుకు చేయాలని కొందరు.. తెచ్చిన పంటను రహదారుల పక్కనే పారేస్తున్నారు మరి కొందరు. మార్కెట్కు తీసుకువచ్చినవారు వ్యాపారులు తక్కువ ధరకు అడుగుతుండడంతో.. తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. మార్కెట్లో టమాటా పారబోసి నిరసన తెలుపుతున్నారు.

## ఇంద్రకీలాద్రిపై పెరిగిన భక్తుల రద్దీ

విజయవాడ సెప్టెంబర్ 29,సోమవారం నాడు ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ పెరిగింది. వీఎంసీ హోల్డింగ్ ఏరియాల్లోల్లోని కంపార్టుమెంట్లలో భక్తులతో నిండిపోయింది. ఇంద్రకీలాద్రి పరిసరాల్లో వాహన రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఉదయం 7.15 వరకు అమ్మవారిని 55,513 మంది భక్తులు దర్శించుకున్నారు. మూలా నక్షత్రం రోజు రెండు లక్షలమంది భక్తులు వస్తారని అంచనా వేసారు. కొండపైకి వీవీఐపీ వాహనాలు మినహా ఇతర వాహనాలు నిషేధించారు. కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు భక్తుల రద్దీని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అదనపు బలగాల సాయంతో భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తున్నారు,.

## అక్రమంగా ఆవుల రవాణా

### పట్టుకున్న హిందూ సంఘాలు

ఏలూరు,అక్రమంగా ఆవులను తరలిస్తున్న కంటైనర్ వాహనాన్ని హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏలూరు జాతీయ రహదారిలో పట్టుకున్నారు. ఏలూరు ఆశ్రమం రోడ్డులోని పాలగుడం వంతెన వద్ద ఈ కంటైనర్ను ఆపి హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు తనిఖీచేయుగా వారు ఆవులను గుర్తించమని తెలిపారు కంటైనర్లు పోలీస్ స్టేషన్కు అప్పగిస్తున్నామని కూడా వారు స్పష్టం చేశారు

# గీత దాటేస్తున్న తెలుగు తమ్ముళ్లు

విజయవాడ, సెప్టెంబర్ 29, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగో సారి బాధ్యతలను చేపట్టారు. అయితే గత మూడు దఫాలుగా ఇలాంటి పరిస్థితిని ఆయన ఎదుర్కొనలేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు చేయి దాటి పోయే పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యేలు గాడి తప్పుతున్నారు. కూటమిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ తాను వస్తుంటే వాటిని చెడగొట్టేందుకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నారు. పార్టీ లైన్ తో పాటు నాయకత్వంపై కొంచెం కూడా భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. 1999 లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా దగ్గర నుంచి చూసిన వారికి ఇది అర్థమవుతుంది. నాడు మంత్రులు మీడియా సమావేశం పెట్టి మాట్లాడాలన్నా నాటి సీపీఆర్వో విజయ్ కుమార్ ను అడిగి పర్మిషన్ తీసుకోవాలి. అంటే చంద్రబాబు అనుమతితోనే మీడియా సమావేశాలు, అందులో మాట్లాడాల్సిన అంశాలను ప్రస్తావించేవారు. కానీ ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువగా టీడీపీలో కనిపిస్తుంది... కానీ ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎవరికి వారే యమునా తీరే. ఒకరు ఇద్దరు కాదు.. అనేక మంది ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల కూటమిలోని మిత్రపక్షాల మధ్య వైరం నెలకొనేలా సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారు. కావాలనే చేస్తున్నారా? లేక అవగాహన లోపంతో చేస్తున్నారా? అంటే వాళ్లేమీ కొత్త వారు కాదు. సీనియర్ నేతలు. అన్నీ విషయాలు తెలుసు. వారిలో పార్టీ నాయకత్వంపై ఉన్న అసంతృప్తిని ఇలా తీర్చుకుంటున్నారని అర్థం చేసుకోవాల్సి వస్తుంది. ప్రతిపక్షం లేకపోయినంత మాత్రాన అంత స్వేచ్ఛగా వ్యవహరించాలా? అని చంద్రబాబు మండిపడుతున్నట్లు తెలిసింది. సీనియర్ నేతలే ఇలా వ్యవహరిస్తున్నారంటే పార్టీ క్రమశిక్షణ పట్టుతప్పుతున్నట్లే కనిపిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. దీంతో త్వరలోనే దీనిపై చంద్రబాబు సీరియస్ గానే నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిసింది. పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వైఖరి ని కూడా చంద్రబాబు తప్పుపట్టారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారిని తన్నాలన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం ఏమిటని చంద్రబాబు సీరియస్ అయ్యారని తెలిసింది. అలాగే ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోషల్ మీడియా పోస్టుల విషయంలో హోంశాఖ తీరు సరిగా లేదంటూ తప్పు పట్టారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన సీఎం... సీనియర్లు కూడా ఇలా మంత్రులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడితే ఎలా అని ప్రశ్నించినట్లు తెలిసింది. కైకలూరు, హిందూపురం ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ సంవాదంపై కూడా చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయితే ఇటీవల కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అత్యుత్సాహంతో చేసిన ప్రసంగాలు ప్రభుత్వానికి తలనొప్పులు తెచ్చిపెట్టాయి. కొన్నిచోట్ల శాంతి భద్రతల సమస్యలున్నాయని, మరికొన్ని చోట్ల ఉద్యోగుల ట్రాన్స్ ఫర్ల విషయంలో ఎమ్మెల్యేలు వ్యక్తిగత విషయాలను ప్రస్తావించారు. వారంతా పరోక్షంగా ప్రభుత్వాన్నే విమర్శించారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కూన రవికుమార్, బొజ్జల సుధీర్ రెడ్డిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి రిపీట్ చేయొద్దని గట్టిగానే చెప్పారట. ముందు జాగ్రత్తలు.. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరే అయింది. మరో మూడున్నరేళ్లపాటు ఎవరు ఏమన్నా కూటమిదే అధికారం. ఒకవేళ కూటమిలో లుకలుకలు వచ్చినా క్లియర్ కట్ మెజార్టీ టీడీపీదే కాబట్టి సీఎంగా చంద్రబాబు స్థానానికి వచ్చిన ముప్పేమీ లేదు. అలాగని ఆయన రిలాక్స్ కావడం లేదు. 2029 నాటికి ఈ పరిస్థితుల్లో ఎలాంటి తేడాలు రాకూడదని ఆయన కోరుకుంటున్నారు. అందుకే ఇప్పట్నుంచి ఎమ్మెల్యేలను కంట్రోల్ లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. క్రమశిక్షణ గీత దాటితే సహించేది లేదంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకరిద్దరు ఎమ్మెల్యేలపై విమర్శలు రావడంతో వారిని పక్కనపెట్టారు చంద్రబాబు. ఇప్పుడు మరికొంతమందిని సెట్ రైట్ చేస్తున్నారు. జగన్ చేసిన తప్పు అదే గతంలో జగన్ హయాంలో కూడా ఎమ్మెల్యేలు కొంతమంది హద్దుమీరు ప్రవర్తించినా ఆయన పట్టించుకోలేదు. సరికదా వారిని మరింత ప్రోత్సహించారు కూడా.

# స్పోర్ట్స్ న్యూస్

## ఓటమి ఓర్వలేక పాక్ మీడియా అడ్డగోలు రాతలు..






యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్ ఫైనల్ క్రికెట్ కంటే వివాదాలతోనే ఎక్కువగా వార్తలో నిలిచింది. సూర్య కుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు పాకిస్తాన్‌ను ఐదు వికెట్ల తేడాతో చిత్తు చేసి ఫైనల్‌లో విజయం సాధిందించింది. దాయాది దేశంపై వరుసగా మూడు విజయాలను నమోదు చేసింది. ఫైనల్‌లో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగడంతో టీమిండియా టైటిల్‌ను సాధించింది. అయితే, ఫైనల్ తర్వాత పీసీబీ చైర్మన్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకునేందుకు భారత జట్టు నిరాకరించింది. ఇప్పటికే బీసీసీఐ సైతం ఆయన నుంచి ట్రోఫీని ఆటగాళ్లు తీసుకోరని స్పష్టం చేసింది.అయితే, ఈ విషయంలో రాజీనపడి పీసీబీ చైర్మన్ నఖ్వీ ట్రోఫీని, పతకాలను హోటల్‌కు తీసుకెళ్లాడు. అయితే, టీమిండియా ట్రోఫీ లేకుండానే సంబురాల్లో పాల్గొంది. మైదానంలో ఉన్న అభిమానులంతా భారత్ మాతా కీ జై అంటూ నినదించారు. అయితే, పాకిస్తాన్ మీడియా, ఆ దేశ మాజీ క్రికెటర్లు సైతం స్పందించారు. పాకిస్తాన్ మీడియా ఈ వివాదాన్ని తమ జట్టు ఓటమికంటే ఈ వివాదాన్నే ఎక్కువగా హైలెట్ చేసేందుకు తప్పును అంగీకరించకుండా.. భారత్ క్రికెట్‌లోకి రాజకీయాలను తీసుకువచ్చిందని ఆరోపించారు. పాక్ పత్రిక డాన్ 'రాజకీయాలు మళ్లీ క్రికెట్‌లోకి ప్రవేశించాయి. భారత్ ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించి వివాదాన్ని సృష్టించింది' అంటూ అడ్డగోలుగా వార్తను రాసింది. జియో న్యూస్ 'భారత్ కొత్త నాటకం' అంటూ వార్తను వండి వార్చింది.'వివాదాస్పద ఫైనల్‌లో పాకిస్తాన్‌ను భారత్ ఓడించింది' అని న్యూస్ ఇంటర్నేషనల్ కథనాన్ని రాసింది. 'మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించి భారత జట్టు కొత్త వివాదం రేపింది' అంటూ జియో టీవీ చెప్పుకొచ్చింది. ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై భారత్ హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. అయితే, ఈ వ్యవహారంపై పాక్ మాజీ ప్లేయర్లు, దిగ్గజ ఆటగాళ్లు సొంత జట్టుపైనే విమర్శలు గుప్పించారు.

### సొంత జట్టుపై విమర్శలు గుప్పించిన మాజీ ఆటగాళ్లు..!

షాహిద్ అఫ్రిది మాట్లాడుతూ నిరాశగా ఉందని.. కానీ తన జట్టు పరిస్థితి.. భారత జట్టు పరిస్థితి తనకు తెలుసునన్నాడు. తప్పుడు ఎక్కడ ఉన్నాయో మీరే ప్రశ్నించుకోవాల్సిన సమయం ఇది.. చేసిన తప్పులే మళ్లీ పునరావృతమవుతున్నాయని.. వాటిని సరిదిద్దుకోవాలని.. ఆత్మ పరిశీలన చేసుకోవాలని మాజీ ప్లేయర్ రమీజ్ రాజా సూచించాడు.పాక్ మిడిలార్డర్ బలహీనంగా ఉందని.. ఓపెనర్లు విఫలమైతే మొత్తం మిడిల్ ఆర్డర్ కూలిపోతుందని.. జట్టు భయపడుతుందని.. వారికి మానసిక సమస్య ఉన్నట్లు అనిపిస్తుందని మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ వ్యాఖ్యానించాడు. బాసిత్ అలీ సైతం ఆటగాళ్ల నైపుణ్యంపై విమర్శలు గుప్పించాడు. ప్లేయర్స్ స్పెషలిస్ట్ క్రికెటర్స్ కాదా.. డబ్బు సంపాదించడం లేదా? మైదానంలో ఎందుకు పని ఆడరు? అంటూ ప్రశ్నించాడు. ఫైనల్‌లో ఓటమి తర్వాత పాక్ ఆటగాళ్లు, బోర్డు పనితీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రధాన టోర్నీలను గెలవాలనుకుంటే జట్టు మనస్తత్వం, ఆటగాళ్ల ఎంపిక, కోచింగ్ సిబ్బందిలో మార్పులు అవసరమని సూచించారు. మైదానంలో పరాజయాలు, మైదానం వెలుపల వివాదాలు పాకిస్తాన్ క్రికెట్‌ను మరింత చిక్కుల్లో పడేశాయి. భారత జట్టు ట్రోఫీ లేకుండానే తిరిగి వచ్చినా.. మరోసారి ఆసియా కప్‌లో తమ ఆధిపత్యం చూపించారని క్రికెట్ పండితులు పేర్కొంటున్నారు.

## ట్రోఫీని ఆయన ఎలా తీసుకెళ్తారు..? పీసీబీ చీఫ్ తీరుపై బీసీసీఐ ఆగ్రహం

ఆసియా కప్ ఫైనల్లో ఓ నాటకీయ పరిణామం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఫైనల్లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించగా.. ట్రోఫీ ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వి చేతుల మీదుగా తీసుకోవడానికి నిరాకరించింది . దీంతో ఆసియా కప్, పతకాలతో నఖ్వీ అక్కడి నుంచి వెళ్లిపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నఖ్వీ తీరుపై బీసీసీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ విషయంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ.. మన దేశానికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తున్న వ్యక్తి నుంచి భారత జట్టు ట్రోఫీని స్వీకరించలేదని తెలిపారు. అంతమాత్రాన ఆయన ట్రోఫీని, పతకాలను తన హోటల్‌కు ఎలా తీసుకెళ్తారు..? అంటూ ప్రశ్నించారు. ఇది ఊహించని పరిణామం అని పేర్కొన్నారు. దీనిపై నవంబర్ మొదటి వారంలో దుబాయ్ వేదికగా జరిగే ఐసీసీ సమావేశంలో ఈ విషయంపై గట్టిగా నిరసన తెలుపుతామని ఆయన వెల్లడించారు. నఖ్వీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు పాక్ అంతర్గత మంత్రి కూడా. దీంతో ఆయన తీరు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆసియా కప్ టీ20 టోర్నీలో విజేతగా నిలిచిన టీమ్‌ఇండియా.. ట్రోఫీ ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వి చేతుల మీదుగా తీసుకోవడానికి నిరాకరించింది ఖాళీ చేతులతోనే విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. ఫొటోలకు ఫోజులిచ్చిన అనంతరం టీమ్‌ఇండియా జట్టు అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.




## నారా లోకేష్‌కు తిలక్ వర్మ స్పెషల్ గిఫ్ట్!

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్‌కు టీమిండియా స్టార్ బ్యాటర్, ఆసియా కప్ ఫైనల్ హీరో తిలక్ వర్మ ప్రత్యేకమైన బహుమతి ఇవ్వనున్నారు. పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన ఫైనల్లో తిలక్ వర్మ(53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69 నాటౌట్)అజేయ హాఫ్ సెంచరీతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో ఉపయోగించిన క్యాప్‌ను నారా లోకేశ్‌కు ప్రేమతో ఇస్తున్నట్లు తిలక్ వర్మ పేర్కొన్నారు. ఈ మేరకు తిలక్ వర్మ సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేయగా.. నారా లోకేశ్ స్పందించారు.తిలక్ వర్మ బహుమతికి నారా లోకేశ్ ఫిదా అయ్యారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌వేదికగా ఓ పోస్ట్ చేశారు. 'తమ్ముడూ.. తిలక్ వర్మ ఈ బహుమతి నాకెంతో ప్రత్యేకమైనది. చాలా సంతోషంగా ఉంది. స్వదేశానికి వచ్చాక నీ చేతులతోనే నేరుగా తీసుకుంటా. ఛాంపియన్'అని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ వీడియోలో తిలక్ వర్మ తన క్యాప్‌పై 'డియర్ లోకేష్ అన్న.. నీకు నా ప్రేమలు..'అని రాసి తన సంతకాన్ని చేశాడు.ఏఔఖ లబ ఖంఖ: ఉత్కంఠ పోరులో టీమిండియాను గెలిపించిన తెలుగోడు!ఏఔఖ లబ ఖంఖ: ఉత్కంఠ పోరులో టీమిండియాను గెలిపించిన తెలుగోడు!ఇది నీకే అని రాసినది చదవి వినిపించాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌ను నారా లోకేష్ తిలక్ వర్మ, అభిషేక్ శర్మలతో కలిసి వీక్షించాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలను నెటిజన్లు షేర్ చేస్తున్నారు. అన్నదమ్ముల అనుబంధం.. గర్వంగా ఉందని మరికొందరు పోస్టలు పెడుతున్నారు.ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించిన విషయం తెలిసిందే. 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును తిలక్ వర్మ ఆదుకున్నాడు. సంజూ శాంసన్, శివమ్ దూబే, తిలక్ వర్మ సాయంతో టీమిండియాకు విజయ తిలకం దిద్దాడు. టోర్నీ ఆసాంతం విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన అభిషేక్ శర్మ కీలక పోరులో చేతులెత్తేసినా.. శుభ్‌మన్ గిల్ నిరాశపర్చినా.. సూర్యకుమార్ యాదవ్ తన వైఫల్యాన్ని కొనసాగించినా.. క్లిష్ట పరిస్థితుల్లో నేనున్నానంటూ తిలక్ నిలబడి గెలిపించాడు.



## మోదీ ట్వీట్‌పై పీసీబీ ఛైర్మన్ వ్యాఖ్యలు.. ఓ యుద్ధాన్ని ప్రస్తావిస్తున్నావని నఖ్వీని ఆటాడేసుకున్న నెటిజన్స్..!





ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్తాన్‌ను భారత్ చిత్తు చేసింది. ఐదు వికెట్ల తేడాతో దాయాది దేశాన్ని ఓడించి విజయం సాధించింది. గెలుపు అనంతరం ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పీసీబీ చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ, మెడల్స్ తీసుకునేందుకు భారత ప్లేయర్స్ నిరాకరించారు. ట్రోఫీ లేకుండానే విజయోత్సవాలను జరుపుకున్నారు టీమిండియా ప్లేయర్స్. కార్యక్రమం అనంతరం పీసీబీ చైర్మన్ ట్రోఫీని తీసుకొని హోటల్‌కు వెళ్లిపోయారు. వాస్తవానికి ఏసీసీ అధికారులు జోక్యం చేసుకొని ప్రయత్నించారు. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు చైర్మన్ ఖలీద్ అల్ జరూనితో అవార్డులను ప్రదానం చేయాలని సూచించారు. కానీ, దానికి నఖ్వీ నిరాకరించారు. దాదాపు గంట సేపటి తర్వాత నిర్వాహకులు తిలక్ వర్మ, అభిషేక్ శర్మలకు వ్యక్తిగత ప్రదర్శనకు అవార్డులను ప్రదానం చేశారు.మ్యాచ్ సమయంలో స్టాండ్లలో కూర్చున్న ప్రేక్షకులు, భారత అభిమానులు సోషల్ మీడియాలో తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రేక్షకులు భారత్ మాతా కీ జై, మోడీ-మోడీ అంటూ నినదించారు. మ్యాచ్ తర్వాత పాకిస్తాన్ జట్టు చాలా సేపు డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉండిపోయింది. దాంతో చాలాసేపు ఐక్వీ ఒంటరిగా ఉండిపోయారు. ఈ సమయంలో అసౌకర్యంగా కనిపించారు. దాంతో ఆయన పీసీబీకి ప్రాతినిథ్యం వహిస్తున్నారా? ఏసీసీకి చైర్మన్‌గా ఉన్నారా? తెలియలేదు. ఇక భారత జట్టు సాధించిన విజయంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత జట్టును అభినందించారు. 'మైదానంలోనూ ఆపరేషన్ సిందూర్. ఇక్కడ కూడా ఫలితం అదే. భారత్ గెలిచింది. ఇందుకు మన క్రికెటర్లకు అభినందనలు' అంటూ మోదీ ట్వీట్ చేశారు. అయితే, దీనిపై పీసీబీ చైర్మన్ నఖ్వీ ఓ ట్వీట్ చేశారు. మోదీ ప్రకటన తప్పన్నారు. 'యుద్ధం గర్వానికి కొలమానమైతే.. చరిత్ర ఇప్పటికే పాకిస్తాన్ చేతిలో మీ అవమానకరమైన ఓటమిని నమోదు చేసింది. ఏ క్రికెట్ మ్యాచ్ కూడా ఈ సత్యాన్ని మార్చలేదు. యుద్ధాన్ని క్రీడల్లోకి లాగడం నిరాశను మాత్రమే చూపుతుంది. క్రీడాస్ఫూర్తికి అవమానం' అంటూ ట్వీట్ చేశారు.అయితే, ఆయన ట్వీట్‌పై భారతీయులు మండిపడుతున్నారు. నఖ్వీ ఆటను రాజకీయ సమస్యగా మార్చి చాంపియన్లను అవమానించారని మండిపడ్డారు. నఖ్వీ ఏ యుద్ధాన్ని ప్రస్తావిస్తున్నాడని అభిమానులు నిలదీశారు. అది 1965 యుద్ధం అయినా, 1971 యుద్ధం అయినా, 1999లో కార్గిల్ యుద్ధమైనా భారత్ చేతిలో పాకిస్తాన్ ఘోర పరాజయాలను చవిచూసిందని.. దుష్ట కుట్రలను తిప్పికొట్టిందని స్పష్టం చేశారు. ఇటీవల భారత్‌పై చేసిన డ్రోన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుందని గుర్తు చేశారు. డ్రోన్లు, మిస్సైల్స్‌ను సైతం కూల్చివేసిందని, ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిందని.. వందమందికిపైగా ఉగ్రవాదులను మట్టుమెట్టిందని గుర్తు చేస్తున్నారు. ఈ యుద్ధాలలో దేని గురించి నఖ్వీ గురించి తాను ప్రస్తావిస్తున్నాడో తెలియదని.. బహుశా ఆయన మాత్రమే స్పష్టంగా చెప్పగలడని సెటైర్లు వేస్తున్నారు.

## నిజమైన జాతీయవాదులు నిన్నటి క్రికెట్ మ్యాచ్ చూడరు : సంజయ్ రౌత్




భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు.దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు.మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు.అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.

## అందుకే ట్రోఫీని స్వీకరించలేదు: సూర్యకుమార్ యాదవ్

డ్రెస్సింగ్ రూమ్‌లోనే తమ అసలైన ట్రోఫీలు ఉన్నాయని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతోనే ఆసియా కప్ 2025 ట్రోఫీని స్వీకరించలేదని చెప్పాడు. ఇది అప్పటికప్పుడు మైదానంలో తీసుకున్న నిర్ణయమని, తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. 41 ఏళ్ల ఆసియా కప్ టోర్నీ చరిత్రలోనే పాకిస్థాన్‌తో తొలిసారి ఫైనల్ జరగ్గా టీమిండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.ఒకే ఎడిషన్‌లో పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఓటమెరుగని జట్టుగా 9వ ఆసియా కప్ టైటిల్‌ను టీమిండియా ముద్దాడింది. మ్యాచ్ అనంతరం ట్రోఫి ప్రెజెంటేషన్, మెడల్స్ స్వీకరించే కార్యక్రమం దాదాపు గంటరన్న ఆలస్యంగా ప్రారంభమైంది. చివరికి టైటిల్‌తో పాటు మెడల్స్ స్వీకరించేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ మోహ్సిన్ నఖ్వీ ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) అధ్యక్షుడిగా ఉండటంతో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్‌కు చెందిన అధికారుల చేతుల మీదుగా టైటిల్ స్వీకరించలేమని భారత్ స్పష్టం చేసింది. దాంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్స్, రన్నరప్ మెడల్స్ ప్రధానంతో ట్రోఫీ ప్రెజెంటేషన్ కార్యక్రమం ముగిసింది. దాంతో సూర్యకుమార్ యాదవ్ బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడలేదు.విజయానంతరం అభిషేక్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ట్రోఫీ నిరాకరించడానికి గల కారణాన్ని వెల్లడించాడు. అంతేకాకుండా తన మ్యాచ్ ఫీజును భారత ఆర్మీ కోసం ఇవ్వాలని నిర్ణయించుకున్నానని తెలిపాడు. 'నేను క్రికెట్ ఆడటం మొదలుపెట్టినప్పటి నుంచి ఛాంపియన్‌గా నిలిచిన జట్టు ట్రోఫీని అందుకోకపోవడం చూడలేదు.

# మీకు చాలా జుట్టు ఊడుతుందా? ఈ ఆహారం తింటే ఇక మీ జుట్టు రాలదు..!



వెంట్రుకలు రాలడం అనేది నేడు అబ్బాయిల నుండి పెద్దల వరకు ఎక్కువ మందిని వేధిస్తున్న ప్రధాన సమస్య. అధిక జుట్టు రాలడం చాలా అసురక్షిత విషయం అని కొట్టిపారేయలేము. అకాల బట్టతల లేదా అధిక జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. రోజుకు 100 వెంట్రుకలు రాలడం అనేది పూర్తిగా సహజమని నిపుణులు అంటున్నారు. అయితే కాలక్రమేణా పరిస్థితి మరింత దిగజారిపోయి మరింత దిగజారితే? మారుతున్న సీజన్లు లేదా ఒత్తిడితో కూడిన జీవితం, పోషకాహార లోపం లేదా అనారోగ్యకరమైన జీవనశైలిని మేము నిందిస్తాము.జుట్టు రాలడం వల్ల ఎవరికైనా నిస్సహాయ స్థితి వస్తుంది. అయితే పోగొట్టుకున్న పోషకాలను తిరిగి నింపడానికి మరియు జుట్టు పెరుగుదలను పునరుద్ధరించడానికి ఆహారాన్ని సవరించడం మరియు పోషకమైన సూపర్‌ఫుడ్‌లను జోడించడం ద్వారా దీనిని మార్చవచ్చు. ఈ కథనంలో మీరు జుట్టు రాలడాన్ని సులభంగా ఆపగలిగే మరియు సహజంగా జుట్టు స్థితిని మెరుగుపరిచే కొన్ని ఆహారాలను కనుగొంటారు.గింజలు మరియు విత్తనాలుమీ ఆహారంలో గింజలు మరియు గింజలను జోడించడం వలన మీ జుట్టు యొక్క స్థితిని గణనీయంగా మెరుగుపరుస్తుంది. గింజలు మరియు గింజల పోషకాహారం జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. నట్స్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మరియు విటమిన్ ఇ ఉండటం వల్ల జుట్టు పెరుగుదలను పెంచుతుంది. బాదం, వాల్‌నట్‌లు, బ్రెజిల్ నట్స్ మరియు చియా మరియు ఫ్లాక్స్ సీడ్స్ వంటి విత్తనాలలో జింక్ మరియు సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇది జుట్టు పెరుగుదలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.మధుమేహ వ్యాధిగ్రస్తులు! మీ ప్రాణాంతకమైన అదనపు చక్కెరను మీరు ఎలా వదిలించుకోవచ్చు?మధుమేహ వ్యాధిగ్రస్తులు! మీ ప్రాణాంతకమైన అదనపు చక్కెరను మీరు ఎలా వదిలించుకోవచ్చు?గుడ్డులోని తెల్లసొనతో 1 టేబుల్ స్పూన్ బాదం నూనె, 1 టేబుల్ స్పూన్ ఫ్లాక్స్ సీడ్ జెల్, 1 టేబుల్ స్పూన్ ఆముదం మరియు 1 టీస్పూన్ ఆలివ్ ఆయిల్ మిక్స్ చేసి, బాగా మిక్స్ చేసి మీ జుట్టుకు మాస్క్ లాగా అప్లై చేయండి.తిన్న తర్వాత ఛాతీలో మంట తగ్గాలంటే వీటిలో ఒకటి తింటే చాలు...!తిన్న తర్వాత ఛాతీలో మంట తగ్గాలంటే వీటిలో ఒకటి తింటే చాలు...!ఒక గిన్నె పెరుగు కడుపు నుండి మీ జుట్టు యొక్క ఆకృతిని మెరుగుపరచడం వరకు మీ చర్మానికి మచ్చలేని మెరుపును అందించడం వరకు ప్రతిదానిని సరిచేయగలదు. పాలలో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు ప్రోబయోటిక్ భాగాలు పుష్కలంగా ఉంటాయి. ఒక గిన్నె పెరుగు మీ జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది మరియు ప్రోటీన్ నిల్వలు జుట్టు పెరుగుదలను పెంచడంలో సహాయపడతాయి. ఇంకా చెప్పాలంటే, పెరుగులో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా జీర్ణక్రియ మరియు పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని పోషకాలను బాగా గ్రహించేలా చేస్తుంది, ఇది జుట్టు పెరుగుదలకు అవసరం.వైవాహిక జీవితం కుటుంబంతో ఎలా సంతోషంగా ఉంటుందో తెలుసా? మీరు కూడా ఈ దశకు రావచ్చు!వైవాహిక జీవితం కుటుంబంతో ఎలా సంతోషంగా ఉంటుందో తెలుసా? మీరు కూడా ఈ దశకు రావచ్చు!చిట్కా 2 టీస్పూన్ల పెరుగు, 1 టీస్పూన్ తేనె, 1 టీస్పూన్ కొబ్బరి నూనె మరియు 1 టీస్పూన్ కలబంద జెల్ తీసుకోండి. దీన్ని మీ జుట్టుకు పట్టించి 30 నిమిషాల పాటు అలాగే ఉంచండి. తేలికపాటి షాంపూతో జుట్టును కడగాలి.గుడ్డు గుడ్లు ప్రోటీన్, బయోటిన్, సెలీనియం మరియు జింక్ యొక్క ప్రయోజనాలతో నిండి ఉంటాయి. ఇది జుట్టు పెరుగుదలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు పోషకాల నష్టాన్ని భర్తీ చేస్తుంది. ప్రోటీన్ లోపం ఉన్న ఆహారం జుట్టు యొక్క స్తబ్దతకు దారితీస్తుంది. ఇది చివరికి జుట్టు రాలడానికి కారణమవుతుంది. ప్రోటీన్ మరియు ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే ఆహారం కొత్త జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది. మీ రోజువారీ ఆహారంలో గుడ్లను జోడించడంతోపాటు, గుడ్లతో సాధారణ హెయిర్ మాస్క్‌లను తయారు చేయడం కూడా జుట్టు రాలడాన్ని నివారించడంలో సహాయపడుతుంది.చిట్కా ఒక గిన్నె తీసుకొని, 1 గుడ్డు వేసి బాగా కొట్టండి, 1 టీస్పూన్ తేనె, 1 టీస్పూన్ కొబ్బరి నూనె, 2 విటమిన్ ఇ క్యాప్సూల్స్ మరియు 1 టీస్పూన్ ఆముదం జోడించండి. మెత్తగా పేస్ట్ చేసి హెయిర్ మాస్క్ లా వేసుకోవాలి. 25 నిమిషాల తర్వాత తేలికపాటి షాంపూతో తలకు రుద్దండి. దీన్ని వారానికి రెండు సార్లు అప్లై చేయండి.పండ్లు మరియు బెర్రీలుపండ్లు మరియు బెర్రీలు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి మరియు మినరల్స్ యొక్క ప్రయోజనాలతో నిండి ఉంటాయి. పండ్లు సహజంగా జుట్టు పెరుగుదలను పెంచుతాయి మరియు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. పండ్లు మరియు బెర్రీలలోని విటమిన్ సి శరీరం ఇనుమును గ్రహించి కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే మరియు జుట్టు రాలడాన్ని నిరోధించే ముఖ్యమైన ప్రోటీన్. ఇంకా, బెర్రీలు మరియు పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి జుట్టు కుదుళ్లను రక్షించడంలో సహాయపడుతుంది.

# పైల్స్ నొప్పి నుండి బయటపడాలా? ఆ నొప్పిని తగ్గించే కొన్ని అద్భుతమైన మార్గాలు!



మీకు ఈ సమస్య ఉంటే, అది తీవ్రమైన నొప్పి, రక్తస్రావం, చికాకు, దురద మరియు మలాన్ని విసర్జించినప్పుడు కూడా చాలా అసౌకర్యాన్ని కలిగిస్తుంది. చాలా మంది హేమోరాయిడ్స్‌తో బాధపడుతుంటారు. అయితే దీనిపై బహిరంగంగా మాట్లాడేందుకు వెనుకాడుతున్నారు. ఎందుకో వైద్యులకు కూడా చెప్పలేక ఇబ్బంది పడేవారూ ఉన్నారు. అయితే, ఈ సమస్య గురించి మాట్లాడటానికి సంకోచించాల్సిన అవసరం లేదు. హేమోరాయిడ్‌లను ముందుగానే సరిచేయడానికి ఎవరైనా ప్రయత్నాలు చేస్తే, శస్త్రచికిత్స అవసరాన్ని నివారించవచ్చు. ప్రధానంగా హేమోరాయిడ్స్ వల్ల కలిగే నొప్పిని కొన్ని సహజ మార్గాల ద్వారా తగ్గించవచ్చు మరియు నియంత్రించవచ్చు. ఇప్పుడు పైల్స్ అనే హెమరాయిడ్స్‌కు కొన్ని సింపుల్ హోం రెమెడీస్ చూద్దాం.కలబందయాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మరియు ఇతర ఔషధ గుణాలు కలిగిన కలబంద పైల్స్ వల్ల కలిగే చికాకును తగ్గిస్తుంది మరియు మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. అందుకు అలోవెరా జ్యూస్‌ని తాగి, అలోవెరా జెల్‌ని పైల్స్‌లో ఆసన ప్రదేశంలో రాసుకోవచ్చు. అందువలన కలబందలోని శీతలీకరణ గుణాలు చికాకును తగ్గించి దురదను నియంత్రిస్తాయి.ప్రతిరోజూ పారాసెటమాల్ వాడకం ప్రాణాంతకం, రక్తపోటు మరియు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది: పరిశోధనప్రతిరోజూ పారాసెటమాల్ వాడకం ప్రాణాంతకం, రక్తపోటు మరియు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది: పరిశోధనఆపిల్ సైడర్ వెనిగర్యాపిల్ సైడర్ వెనిగర్ రక్తనాళాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి పైల్స్ సమస్య ఉన్నవారు ఒక స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను ఒక టంబ్లర్ నీటిలో కలుపుకుని రోజుకు రెండుసార్లు తాగడం మంచిది. అదే సమయంలో, మూలవ్యాధి ఉన్నవారు యాపిల్ సైడర్ వెనిగర్‌ను దూదిలో నానబెట్టి, మలద్వారంలో ఉంచితే చికాకు మరియు దురద నుండి ఉపశమనం పొందవచ్చు.కరోనా నుండి కోలుకున్న తర్వాత గర్భం పొందడానికి ఎంత సమయం పడుతుంది? ఎందుకొ మీకు తెలుసా?కరోనా నుండి కోలుకున్న తర్వాత గర్భం పొందడానికి ఎంత సమయం పడుతుంది? ఎందుకొ మీకు తెలుసా?ఆలివ్ నూనెఆలివ్ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. దీంతో రక్తనాళాల్లో మంట తగ్గుతుంది. కాబట్టి మూలవ్యాధి ఉన్నవారు రోజూ ఆలివ్ ఆయిల్ ను మలద్వారంలో రాసుకుంటే పైల్స్ వల్ల కలిగే అసౌకర్యం నుంచి బయటపడవచ్చు.మధుమేహ వ్యాధిగ్రస్తులు! మీ ప్రాణాంతకమైన అదనపు చక్కెరను మీరు ఎలా వదిలించుకోవచ్చు?మధుమేహ వ్యాధిగ్రస్తులు! మీ ప్రాణాంతకమైన అదనపు చక్కెరను మీరు ఎలా వదిలించుకోవచ్చు?బాదం నూనెబాదం నూనెలో ఆసన ప్రదేశంలో అప్లై చేయవచ్చు. లేదా ఆనూనెను బేషన్ లోని వేడినీటిలో వేసి 10 నిముషాలు ఆసనం వేయవచ్చు, వాటిని పొడిగా చేయడానికి పొరల మధ్య పాజ్ చేయండి. తద్వారా ఆ ప్రాంతంలో వాపు తగ్గుతుంది మరియు చికాకు నుండి ఉపశమనం లభిస్తుంది.కొబ్బరి పీచుకొబ్బరి పొట్టును కాల్చి బూడిద చేసి, అందులో పాలవిరుగుడు కలిపి, ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే ఖాళీ కడుపుతో త్రాగాలి. దీన్ని రోజూ తాగితే పైల్స్ నొప్పుల నుంచి బయటపడొచ్చు.ఎండిన అత్తి పండ్లనురోజూ మూడు ఎండు అత్తి పండ్లను రాత్రి పడుకునే ముందు ఒక టంబ్లర్ నీటిలో నానబెట్టండి. తర్వాత మరుసటి రోజు ఉదయం నిద్రలేచి ఖాళీ కడుపుతో అంజీర్ పండ్లతో కూడిన నీరు త్రాగాలి. ఇలా రోజూ చేస్తే మలబద్ధకం సమస్య ఉండదు, మూలవ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చు.జీలకర్ర:జీలకర్రను నీళ్లతో గ్రైండ్ చేసి బాగా పేస్ట్ చేసి మలద్వారం మీద రాయాలి. ఇది కాకుండా వేయించిన జీలకర్రను జీడిపప్పుతో రుబ్బుకోవాలి. అప్పుడు 1-2 గ్రాముల 2-3 సార్లు ఒక రోజు తినడానికి మరియు మజ్జిగ త్రాగాలి. ఇలా రోజూ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.


# మీరు ఫాస్ట్ ఫుడ్ మానుకోవడానికి గల కారణాలు!



సిరియో నుండి పోయో వరకు అందరూ వండడానికి ఇష్టపడతారు. ఆహారం చౌకగా మరియు రుచిగా ఉండడమే దీనికి కారణం. మీరు వాటిని చాలా త్వరగా వండుకోవచ్చు కాబట్టి ఫ్యూరీడ్ ఫుడ్స్ అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటాయి. అదే సమయంలో స్వచ్ఛమైన ఆహారాలకు మనల్ని ఆకర్షించే శక్తి ఉంటుంది. కాబట్టి తప్పుడు కుటుంబాల్లో ఉన్నవారికి, బయట పనులకు వెళ్లేవారికి, పొదుపుగా ఉండే వారికి స్వచ్ఛమైన ఆహారం వరంలా కనిపిస్తోంది. అయితే, అనారోగ్యకరమైన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య అధ్యయనాలు చెబుతున్నాయి. మనం తీసుకునే ఆహారంలో మనకు కావాల్సిన పోషకాలు అందకపోవడమే ఇందుకు కారణం. డైటరీ సప్లిమెంట్లలో చక్కెర, ఉప్పు, ట్రాన్స్ ఫ్యాట్స్, కేలరీలు మరియు ప్రాసెస్ చేసిన మసాలాలు కూడా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అవి మన శరీరంలో అనవసరమైన సమస్యలను కలిగిస్తాయి. సాధారణంగా డ్యూటా ఫుడ్స్ చాలా టేస్టీగా ఉంటాయి. కానీ వాటిలో కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినరు. కాబట్టి ఆహారంలో పోషకాలు మరియు ఇతర పోషకాలు చాలా తక్కువగా ఉంటాయి. పోషకాలు తక్కువగా ఉండే ఆహారాలు అనేక రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. ముఖ్యంగా మలబద్ధకం నుండి బరువు పెరగడం మరియు పెద్దప్రేగు క్యాన్సర్ వరకు వివిధ రకాల సమస్యలను కలిగిస్తాయి. ఎందుకు అనారోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం మానుకోవాలి? ఎందుకు అనారోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం మానుకోవాలి? అప్పుడప్పుడు రట్టన్ ఉత్పత్తులపై అవశేష వాసన ఉంటుంది. కానీ డైట్ పోడియం వ్యవస్థాపకుడు మరియు సంపూర్ణ పోషకాహార నిపుణుడు సికా మహాజన్, విటమిన్ లోపం అనేది నిత్యకృత్యంగా మారినప్పుడు మాత్రమే సంభవిస్తుంది. జంక్ ఫుడ్ ను రెగ్యులర్ గా తీసుకుంటే శరీరంలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో ఇక్కడ చూడండి.. ప్రతిరోజూ పారాసెటమాల్ వాడకం ప్రాణాంతకం, రక్తపోటు మరియు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది: పరిశోధనప్రతిరోజూ పారాసెటమాల్ వాడకం ప్రాణాంతకం, రక్తపోటు మరియు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది: పరిశోధన వాపు వ్యవస్థను ప్రభావితం చేస్తుంది మరియు రక్తంలో చక్కెరను పెంచుతుంది వాపు వ్యవస్థను ప్రభావితం చేస్తుంది మరియు రక్తంలో చక్కెరను పెంచుతుంది చాలా ఆహారాలు మరియు స్నాక్స్ కార్బోహైడ్రేట్లలో ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో ఫైబర్ చాలా తక్కువగా ఉంటుంది. కార్బోహైడ్రేట్లు మన జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తాయి కాబట్టి, కార్బోహైడ్రేట్లు గ్లూకోజ్‌గా మార్చబడతాయి మరియు మన రక్తప్రవాహంలోకి శోషించబడతాయి. కాబట్టి రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మన శరీరం సక్రమంగా ఉంటే రక్తంలో చక్కెర స్థాయి తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయి తక్కువగా ఉన్నప్పుడు మన కిడ్నీలు సురక్షితంగా ఉంటాయి. కరోనా నుండి కోలుకున్న తర్వాత గర్భం పొందడానికి ఎంత సమయం పడుతుంది? ఎందుకొ మీకు తెలుసా?కరోనా నుండి కోలుకున్న తర్వాత గర్భం పొందడానికి ఎంత సమయం పడుతుంది? ఎందుకొ మీకు తెలుసా? శరీర బరువు మరియు శ్వాసకోశ వ్యవస్థకు హాని కలిగించవచ్చు శరీర బరువు మరియు శ్వాసకోశ వ్యవస్థకు హాని కలిగించవచ్చు డైటరీ ఫుడ్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి, వీటిని రెగ్యులర్‌గా తింటే బరువు పెరుగుతారు. ఊబకాయం వల్ల శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా, ఊపిరి ఆడకపోవడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలో ఎక్కువ మాంసాన్ని ఉంచినప్పుడు గుండె, ఊపిరితిత్తుల వంటి అవయవాలపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నడవడం, మెట్లు ఎక్కడం, వ్యాయామం చేయడం వంటి పనుల్లో నిమగ్నమైనప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు! మీ ప్రాణాంతకమైన అదనపు చక్కెరను మీరు ఎలా వదిలించుకోవచ్చు?మధుమేహ వ్యాధిగ్రస్తులు! మీ ప్రాణాంతకమైన అదనపు చక్కెరను మీరు ఎలా వదిలించుకోవచ్చు? చక్కెర మరియు కొవ్వును పెంచడం చక్కెర మరియు కొవ్వును పెంచడం డైటరీ సప్లిమెంట్లలో సాధారణంగా చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వాటిలో ఎక్కువ కేలరీలు ఉంటాయి. అదే సమయంలో పోషకాలు తక్కువగా ఉంటాయి. అలాగే, అధిక కొవ్వు ఆహారం చెడ్డది మరియు అది లేకుండా మీరు చాలా పోషకాలను సరిగ్గా గ్రహించలేరు. ఉదాహరణకు 12 ఔన్సుల సోడాలో 8 టీస్పూన్ల చక్కెర ఉంటుంది. ఇది 140 కేలరీలు మరియు 39 గ్రాముల చక్కెరకు సమానం. సాధారణంగా ఆహార పదార్థాల ప్రాసెసింగ్ సమయంలో ట్రాన్స్ ఫ్యాట్ ఉత్పత్తి అవుతుంది. ఈ కొవ్వు చెత్తలో ఒకటి. కాబట్టి ఈ కొవ్వు తినకుండా ఉండటం మంచిది. ఎందుకంటే మనం తరచుగా సవరించిన కొవ్వు మిశ్రమ ఆహారాన్ని తీసుకుంటే అది మన శరీరంలో హానికరమైన కొవ్వుల పరిమాణాన్ని పెంచుతుంది మరియు మంచి కొవ్వుల పరిమాణాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఇది శరీరంలో టైప్-2 మధుమేహాన్ని కలిగిస్తుంది. ఇది గుండె జబ్బులకు కూడా కారణం కావచ్చు. సోడియం స్థాయిని పెంచడం సోడియం స్థాయిని పెంచడం కొవ్వు, చక్కెర మరియు ఉప్పు (సోడియం) అధికంగా ఉండే ఆహారాలు కొందరికి చాలా రుచికరంగా అనిపించవచ్చు. కానీ ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో పోషకాలను పెంచుతాయి. అందువల్ల, జంక్ ఫుడ్ తిన్న తర్వాత శరీరంలో మంట వచ్చే అవకాశం ఉంది. ఉప్పు ఎక్కువగా ఉన్న ఆహారాలు అధిక రక్తపోటు లేదా అధిక రక్తపోటుకు గురయ్యే ప్రమాదం ఉంది. అంటే ఉప్పు రక్తపోటును పెంచి గుండెపై ఒత్తిడి తెస్తుంది. పోషకాలు లేకపోవడం పోషకాలు లేకపోవడం డైటరీ సప్లిమెంట్లలో సాధారణంగా పిండి పదార్థాలు తక్కువగా ఉంటాయి. ఆహారంలో పండ్లు మరియు కూరగాయలు ఎక్కువ పరిమాణంలో తీసుకోకపోవడమే దీనికి కారణం. కానీ పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు ప్రాసెస్ చేయని ఆహారాలలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. శాండ్‌విచ్‌లు, చుట్టలు మరియు హాంబర్గర్‌లు వంటి రుచికరమైన వంటకాలను వండడానికి వైట్ బ్రెడ్‌ను ఉపయోగిస్తారు. కానీ ఈ వైట్ బ్రెడ్‌లో పిండి పదార్థాలు ఉండవు. కాబట్టి పై ఆహారాలలో విషపదార్థాలు ఉండవు అన్నది నిజం. ఫలితాలు ఫలితాలు మనం బయట తిన్నా, రెస్టారెంట్‌లో పడుకున్నా మనకు పోషకాలు, కాల్షియం, ఐరన్ మరియు విటమిన్ సి లోపిస్తుంది. కానీ మంచి ఆరోగ్యకరమైన ఆహారంలో తగినంత పోషకాలు, ప్రోటీన్లు, పోషకాలు మరియు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అవి మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయి మరియు మన శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తాయి. కాబట్టి ఇంట్లో వండిన ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యం లభిస్తుంది.

# ఈ ఆయుర్వేద పదార్థాలతో చుండ్రు సమస్య వెంటనే తొలగిపోతుంది!

చాలా మందికి చుండ్రు సమస్య ఉంటుంది. మీరు ఏ ఉత్పత్తులను ప్రయత్నించినా, మీకు సరైన ఫలితం లభించకపోవచ్చు. చలిగాలుల వల్ల సమస్య తీవ్రమవుతుంది. దీన్ని అధిగమించేందుకు ఆయుర్వేదం కొన్ని సూచనలు చేస్తోంది. ఈ నివారణలు తలలో దురద మరియు చుండ్రు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. వాటిని ఇక్కడ చూడండి. చుండ్రు సమస్యకు ఆయుర్వేదంలో ఈ క్రింది పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయి: మెంతులు మరియు పెరుగు: మెంతులు మరియు పెరుగు: 1 బౌల్లో 1 టేబుల్ స్పూన్ మెంతి గింజల పొడి మరియు 1 టేబుల్ స్పూన్ పెరుగు వేసి, రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, మీ జుట్టుకు మాస్క్‌లా అప్లై చేసి, ఒక గంట తర్వాత తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి ఒకటి లేదా రెండుసార్లు చేయండి. మీకు చాలా జుట్టు ఉడుతుందా? ఈ ఆహారం తింటే ఇక మీ జుట్టు రాలదు..!మీకు చాలా జుట్టు ఉడుతుందా? ఈ ఆహారం తింటే ఇక మీ జుట్టు రాలదు..! కొబ్బరి నూనె మరియు నిమ్మరసం కొబ్బరి నూనె మరియు నిమ్మరసం ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని 2 నిమిషాలు వేడి చేయండి. తర్వాత దానికి 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం వేసి బాగా కలపాలి. మీరు దానిని మీ జుట్టు మీద బ్రష్ చేసి, హెయిర్ వాష్ చేయడానికి ముందు రాత్రిపూట లేదా 2 గంటల పాటు అలాగే ఉంచవచ్చు. ఇలా వారానికోసారి చేస్తే చుండ్రు సమస్య తగ్గుతుంది. మీ తలకు గోరింటాకు పెట్టుకుంటారా? ఇకపై దీనిని ఉపయోగించేటప్పుడు ఈ తప్పు చేయకండి..మీ తలకు గోరింటాకు పెట్టుకుంటారా? ఇకపై దీనిని ఉపయోగించేటప్పుడు ఈ తప్పు చేయకండి.. నిమ్మకాయ మరియు కొబ్బరి నూనె నిమ్మకాయ మరియు కొబ్బరి నూనె కొబ్బరి నూనెలో 1 టేబుల్ స్పూన్ నిమ్మరసంతో 5 గ్రాముల మెంతిపొడి కలపండి, జుట్టును బ్రష్ చేసి రాత్రంతా అలాగే ఉంచండి. మరుసటి రోజు ఉదయం, హెర్బల్ షాంపూతో మీ జుట్టును కడగాలి. వారానికి రెండు సార్లు ఇలా చేయడం వల్ల చుండ్రు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. సహజంగా మీ జుట్టు తిరిగి పెరగడానికి 'ఈ' హోం రెమెడీస్ చాలు!సహజంగా మీ జుట్టు తిరిగి పెరగడానికి 'ఈ' హోం రెమెడీస్ చాలు! అలోవెరా మరియు పంచదార పాకం: అలోవెరా మరియు పంచదార పాకం: రెండు టేబుల్ స్పూన్ల పంచదార పాకంతో 1 కప్పు అలోవెరా జెల్ కలపండి. దీన్ని మీ తలకు పట్టించి, రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం కడగాలి. ఫలితాల కోసం వారానికోసారి చేయండి. మెంతులు మరియు అలోవెరా: మెంతులు మరియు అలోవెరా: ఒక కప్పు మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టండి. తరవాత గ్రైండ్ చేసి పేస్ట్ లా చేసి, దానికి 2 టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్ వేసి బాగా కలపాలి. దీన్ని మీ తలకు పట్టించి 1 గంట పాటు అలాగే ఉంచండి. తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి. వారానికి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది. త్రిఫల పౌడర్ మరియు మజ్జిగ: త్రిఫల పౌడర్ మరియు మజ్జిగ: 2 టేబుల్ స్పూన్ల మజ్జిగ తీసుకుని, అందులో 1 టేబుల్ స్పూన్ త్రిఫల పౌడర్ మిక్స్ చేసి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం, ఈ ఔషధంను మజ్జిగతో బాగా కలిపి జుట్టుకు పట్టించాలి, ఆపై సున్నితమైన షాంపూని ఉపయోగించి తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేయండి మంచి ఫలితం ఉంటుంది. వేప ఆకులు వేప ఆకులు వేపాకు పేస్ట్ తలకు పట్టించి అరగంట తర్వాత వేడినీటితో మీ జుట్టును కడగాలి. దీంతో చుండ్రు సమస్యకు గుడ్ బై చెప్పవచ్చు.






# ప్యారడైజ్ కోసం డ్రాగన్ బ్యూటీ!




నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇప్పటికే కొన్ని షెడ్యూల్స్ చిత్రీకరణ పూర్తయింది. అయితే ఇంత వరకూ హీరోయిన్ మాత్రం ఫైనల్ అవ్వలేదు. పాన్ ఇండియా సినిమా కావడంతో? బాలీవుడ్ నుంచి ఫేమస్ హీరోయిన్ తీసుకొస్తారని అంతా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హీరోయిన్ ఎంట్రీ సన్నివేశాల్ని హోల్డ్ లో పెట్టి మిగతా పార్ట్ చిత్రీకరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'దసరా' లా కాకుండా ఈ హిట్ తో నాని పాన్ ఇండియా స్టార్ అవ్వాలని సంకల్పించి మొదలు పెట్టిన ప్రాజెక్ట్ గా హైలైట్ అవుతుంది.కానీ హీరోయిన్ ఎవరు? అన్న సంగతి తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. కనీసం ఎవరూ ఊహకి రాని హీరోయిన్ ని మేకర్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్యారడైజ్ లో నానికి జోడీగా యువ నాయిక కయాదు లోహార్ నితీసుకుంటున్నట్లు తెలిసింది. 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' తో కయాదు టాలీవుడ్ కి పరిచయమైన సంగతి తెలిసిందే. ఈసినిమాతో అమ్మడు యువతకు బాగా కనెక్ట్ అయింది. గ్లామర్ డాల్ గా ఫేమస్ అయింది. ఒక్క సినిమాతోనే ఇంత క్రేజా అనుకునేంత గా తెలుగు ప్రేక్షకులకు రీచ్ అయింది. ఈ భామనే నానికి జోడీగా ఫైనల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

ప్రస్తుతం ఈ భామ తమిళ్ లో నాలుగైదు సినిమాలు చేస్తోంది. అవన్నీ డ్రాగన్ విజయం తర్వాత వచ్చిన అవకాశాలే. అయితే నాని కి జోడీగా మాత్రం కయాదు పేరు తెరపైకి రావడం మాత్రం షాకింగే. బాలీవుడ్ నుంచి ఓ పెద్ద హీరోయిన్ తీసుకొస్తారనే ప్రచారం గట్టిగా జరిగింది. కానీ ఆ ఛాన్స్ తీసుకోకుండా హీరోయిన్ ని తక్కువ బడ్జెట్ లోనే తేల్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో సందేహం కూడా వ్యక్తమవుతోంది. ఈ సినిమాని రీజనల్ మార్కెట్ కే పరిమితం చేస్తున్నారా? అందుకేనే తక్కువ పారితోషికంలో అందుబాటులో ఉన్న కయాదును హీరోయిన్ గా తీసుకుంటున్నారా? అన్న చర్చ నెట్టింట మొదలైంది.

రిలీజ్ వెనుక సీక్రెట్: మరి ప్యారడైజ్ రిలీజ్ వెనుక అసలు సంగతేంటి? అన్నది తేలాలి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోనే జరుగుతోంది. శ్రీకాంత్ మార్క్ పక్కా మస్ ఎంటర్ టైనర్ . 'దసరా'ను మించి మాస్ ఎలివేషన్ ఉంటుందని ఇప్ప టికే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇక నాని వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. గత సినిమా 'హిట్ 3' తో మరో బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే.


# అలలతో ఆడుకుంటూ బీచ్ లో ఎంజాయ్ చేస్తున్న సంయుక్త!



ప్రస్తుత కాలంలో హీరోయిన్లు బిజీ షెడ్యూల్స్ కారణంగా అటు ఫ్యామిలీకి కూడా సమయాన్ని కేటాయించలేకపోతున్నారు మరి కొంతమంది అలా టైం దొరికితే చాలు ఇలా వెకేషన్స్ కి వెళ్ళిపోయి ఎంజాయ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.. ముఖ్యంగా ఫ్యామిలీతో లేదా స్నేహితులతో లేదా తమకు బాగా కావలసిన వాళ్లతో వెకేషన్స్ కి వెళ్లి స్ట్రెస్ ను తగ్గించుకుంటున్న విషయం తెలిసిందే. ఇంకొంతమంది ఒంటరిగానే తమకు నచ్చిన ప్రదేశానికి వెళ్ళిపోతూ అక్కడ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సంయుక్త మేనన్ కూడా వెకేషన్ కి వెళ్ళినట్టు తెలుస్తోంది. అక్కడ అలలతో ఆడుకుంటూ బీచ్ లో ఎంజాయ్ చేస్తూ ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. ఇక అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా విశాఖపట్నంకి వెకేషన్ కి వెళ్ళిన ఈమె అక్కడ బీచ్ లో సముద్రపు అలలను ఆస్వాదిస్తున్న క్షణాలను ఫోటోల రూపంలో బంధించి అభిమానులతో పంచుకుంది. ఇక్కడ బికినీ, డిజైనర్ దుస్తులను ఎంచుకోకుండా డెనిమ్ ప్యాంట్ తో కూడిన బేసిక్ గ్రే షర్టును ధరించి.. తడి ఇసుక మీద తడిసిన దుస్తులతో కూర్చొని రిలాక్స్ గా ఉల్లాసంగా.. ఉత్సాహంగా కనిపిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ దుస్తుల్లో తనకంటూ ఒక ప్రత్యేక ఆకర్షణను క్రియేట్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ప్రశాంతమైన బీచ్ మోడ్ కి భిన్నంగా తన ఆటలతో కేరింతలు కొడుతూ అలలతో ఆడుకుంటూ కనిపించింది. ఇకపోతే సింపుల్ లుక్ కూడా అందరికీ చాలా కొత్తగా అనిపిస్తుంది అనేలా తన సింపుల్ మేకోవర్తో అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. మొత్తానికైతే అలల తాకిడికి చిన్నపిల్ల అయిపోయి చూసే చూపరులను కూడా ఆకట్టుకుంది సంయుక్త మేనన్ . ప్రస్తుతం సంయుక్త కి సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇక సంయుక్త మీనన్ సినిమాల విషయానికి వస్తే.. బాలకృష్ణ హీరోగా నటిస్తున్న అఖండ 2 తాండవం సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే దాదాపు పూర్తయిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. అలాగే పూరీ జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్లో వస్తున్న ' స్లమ్ డాగ్ ' అనే మూవీలో కూడా ఈమె నటిస్తున్నట్లు సమాచారం. ఇక త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా వెలువడనుంది. సంయుక్త మీనన్ కెరియర్ విషయానికి వస్తే.. రానా దగ్గుబాటి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కాంబినేషన్ లో వచ్చిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఇందులో తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత ధనుష్ హీరోగా వచ్చిన బైలింగ్వల్ మూవీ సార్ మూవీలో కూడా హీరోయిన్గా నటించి ఆకట్టుకుంది సంయుక్త మీనన్. ఇక ఇటీవల వచ్చిన విరూపాక్షా సినిమాతో అద్భుతమైన నటన కనబరిచి ఆకట్టుకున్న ఈమె మరో రెండు చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏది ఏమైనా సంయుక్త ఇప్పుడు అందరిలో అంచనాలు పెంచేసిందని చెప్పవచ్చు.

# ప్రేమ కథలకు ఆమె ఛాయిస్ అవుతుందా..?

సిద్ధు జొన్నలగడ్డ నెక్స్ట్ సినిమా తెలుసు కదా అక్టోబర్ 17న రిలీజ్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాను నీరజ కోన డైరెక్ట్ చేయగా సినిమాలో రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్ గా నటించారు. ఈ సినిమా నుంచి వచ్చిన రెండు సాంగ్స్ సూపర్ అనిపించుకున్నాయి. ముఖ్యంగా సిద్ధు, శ్రీనిధి మధ్య సాంగ్ అయితే ఇంప్రెస్ చేసింది. తెలుసు కదా ఇద్దరు భామలు ఒక హీరో.. ఈ ట్రయాంగిల్ లవ్ స్టోరీ అసలు ట్విస్ట్ ఏంటో సినిమాలోనే చూడాలి. ఐతే ఈ సినిమా టీజర్, సాంగ్స్ లో శ్రీనిధి శెట్టి చాలా క్యూట్ గా కనిపిస్తుంది. నాని హిట్ 3లో.. సినిమాలో ఆమె పాత్ర చాలా స్పెషల్ గా ఉండేలా ఉంది. కె.జి.ఎఫ్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి ఆ తర్వాత తమిళ్ లో చియాన్ విక్రం తో కోబ్రా సినిమా చేసింది. ఆ నెక్స్ట్ నాని హిట్ 3లో నటించింది. నాని సినిమాతో టాలీవుడ్ లో సూపర్ హిట్ అందుకున్న అమ్మడు తెలుసు కదాతో ఆ హిట్ ఫాం కొనసాగించాలని చూస్తుంది. సిద్ధు కూడా తెలుసు కదాతో ఒక డీసెంట్ సక్సెస్ ఆశిస్తున్నాడు. సినిమాలో శ్రీనిధి శెట్టిని చూస్తే ఇలాంటి ప్రేమకథలకు ఆమె పర్ఫెక్ట్ ఛాయిస్ అనిపించేలా ఉంటుందట. అంతేకాదు ఆ తర్వాత కూడా ఆమెకు ఇలాంటి రోల్స్ వచ్చే పరిస్థితి ఉంటుందని తెలుస్తుంది. ప్రేమ కథలకు ఎవరైతే బాగుంటారని ఆడియన్స్ అనుకుంటారో అలాంటి వారికి ఎక్కువ అవకాశాలు వస్తాయి. శ్రీనిధి శెట్టి ఇప్పటివరకు తీసిన సినిమాల్లో ఏది లవ్ స్టోరీ కాదు. గ్యాంగ్ స్టర్ మూవీ, డిఫరెంట్ జానర్ మూవీస్ చేసింది. క్రేజీ లవ్ స్టోరీతో తెలుసు కదా.. తెలుసు కదా తో ఒక క్రేజీ లవ్ స్టోరీతో వస్తుంది. నీరజ



కోన ఈ సినిమాను చాలా ప్లానింగ్ తో చేస్తున్నట్టు తెలుస్తుంది. సిద్ధు శ్రీనిధి జోడీ మాత్రమే కాదు రాశి ఖన్నా కూడా ఈ సినిమాకు మరో హైలెట్ అని అంటున్నారు. తెలుగులో ఈమధ్య పెద్దగా సినిమాలు చేయని రాశి ఖన్నా తెలుసు కదాతో కంబ్యాక్ ఇవ్వాలని చూస్తుంది. శ్రీనిధి మాత్రం తెలుగు ఆడియన్స్ చూపిస్తున్న ప్రేమకు ఫిదా అయినట్టు ఉంది. అందుకే అమ్మడు ఇక్కడ సినిమాలు ఎక్కువగా చేయాలని అనుకుంటుంది. హిట్ 3 తో మంచి బోణీ కొట్టింది కాబట్టి తెలుసు కదాకు ఆ లక్ కలిసి వస్తే సిద్ధు కూడా సూపర్ హ్యాపీ అన్నట్టే లెక్క. ఎందుకంటే జాక్ తో ట్రాక్ తప్పిన అతను ఈ సినిమాతో సక్సెస్ అందుకోవాలని చూస్తున్నాడు.



# చూపుతో మొదలైన ప్రేమ.. శశివదనే ట్రైలర్ చూశారా?

టాలీవుడ్ యంగ్ హీరో రక్షిత్ అట్లూరి.. లండన్ బాబులు, పలాస వంటి సినిమాలతో మంచి క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు క్యూట్ విలేజ్ లవ్ స్టోరీ మూవీ శశివదనేతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సాయి మోహన్ ఉబ్బాన దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో కోమలి ప్రసాద్ హీరోయిన్ గా నటిస్తున్నారు. గోదావరి బ్యాక్ డ్రావ్ లో తెరకెక్కుతున్న ఆ సినిమాను గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్వీఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోశాల నిర్మిస్తున్నారు. రఘు కుంచె, శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, ప్రవీణ్ యండమూరి, మహేష్, బాబీ కీలక పాత్రలు పోషించగా.. అనుదీప్ దేవ్ మ్యూజిక్ అందించారు. అక్టోబర్ 10న సినిమా విడుదల కానుండగా, ఇప్పటికే మూవీ నుంచి రిలీజ్ అయిన సాంగ్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. కొద్ది రోజుల క్రితం మేకర్స్ విడుదల చేసిన టీజర్.. అందరినీ ఆకట్టుకుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో శశివదనే ట్రైలర్ అందరినీ మెప్పిస్తూ దూసుకుపోతోంది. పచ్చని అందాలు, పడవ ప్రయాణం, పల్లెటూరి ప్రజలు వంటి సీన్స్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. 'ప్రేమ ఆ చూపుతో మొదలైంది. కాలం బొమ్మలా ఆగిపోయింది. ఆమెతో పాటే నా మనసు కూడా మాయమైంది' అంటూ హీరో చెబుతున్న డైలాగ్ తో ముందుకు సాగింది. ఆ తర్వాత ప్రేమించిన అమ్మాయి కోసం హీరో తన ఊరు వదిలి పట్నానికి వస్తాడు. ఆ తర్వాత హీరోహీరోయిన్ల లవ్ స్టోరీతోపాటు తండ్రీ కొడుకుల మధ్య ప్రవెూషన్, పట్నంలో హీరో



ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు చూపించారు మేకర్స్. 2000 కాలంలో గోదారి నేపథ్యంలో ఫస్ట్ యాక్షన్ అండ్ లవ్ డ్రామాగా సినిమా రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ప్రేమ కోసం యుద్ధమంటూ.. ఓ దృశ్యకావ్యంగా మూవీని రూపొందిస్తున్నారని సమాచారం. ట్రైలర్ అదిరిపోయిందని నెటిజన్లు ఇప్పుడు కామెంట్లు పెడుతున్నారు. 'ప్రేమ నా నుంచి ఎప్పటికీ దూరం కాదు కదా రాఘవ', 'నన్ను వాళ్ళు వీళ్ళు కాదు. నేను కూడా దూరం చేయలేను' డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. విజువల్స్ తో పాటు ప్రొడక్షన్ వాల్యూస్ చాలా రిచ్ గా ఉన్నాయి. అనుదీప్ దేవ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా సెట్ అయింది. ప్యూర్ లవ్ స్టోరీని అందరినీ ఆకట్టుకునేలా డైరెక్టర్ రాసుకున్నట్లు తెలుస్తోంది. మరి సినిమా ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**